19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం 13 డిసెంబరు 2025

పేజీలు 8

# 2026లో వెలిగొండ పూర్తి

- నల్లమల సాగర్‌ను కృష్ణా జలాలతో నింపుతాం
- ముమ్మరంగా జరుగుతున్న ప్రాజెక్టు పనులు
- 18 నెలల కాలంలోనే టన్నెల్స్‌లో క్లిష్టమైన 3 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి
- జగన్ తప్పిదాలతోనే ప్రాజెక్టు పనులు పెండింగ్
- రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు
- టన్నెల్‌లో క్లిష్టమైన లైనింగ్ పనులను ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌తో కలిసి పరిశీలన

పెదదోర్నాల, మేజర్‌న్యూస్ : వెలిగొండ ప్రాజెక్ట్ పనులు 2026కి పూర్తి చేయాలని పట్టుదలతో పని చేస్తున్నట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టన్నెల్‌లో 18 కి.మీ లోపలి వరకు ఆయన ప్రయాణించి, క్లిష్టమైన లైనింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్దానిక రైతులతో కలసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలో ఇప్పుడు జరుగుతున్న పనులతో పాటు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ వరకు పూర్తి చేయడానికి మరో మూడు నుంచి నాలుగు వేల కోట్లు అవసరమవుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఇన్ని పనులు ఉండగా ఈ ప్రాజెక్టు పూర్తయిపోయిందని జగన్మోహన్ రెడ్డి జాతికి అంకితం చేయడం ఎంత విడ్డూరమో ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలో దగాకి మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు.



వెలిగొండ ప్రాజెక్టు లో జగన్ చేసిన తప్పిదాలు మోసం, దగా, జిల్లా రైతులకు తెలియాలనే రైతులతో కలసి సమీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెడ్ రెగ్యులేటర్లో 2200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేశామని ఆయన స్పష్టం చేశారు. 18నెలల కాలంలోనే టన్నెల్స్ లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా, గ్యాంట్రీల సంఖ్యను పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించామని ఆయన అన్నారు. ఫీడర్ కెనాల్‌లో

మిగతా 8లో





జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణను ప్రకాశం భవన్‌లోని ఛాంబర్లలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

# రూ.5 కోట్లతో రిమ్స్‌లో అభివృద్ధి పనులు



- త్వరలో వేగవంతంగా పనులు ప్రారంభం
- మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు
- సత్వర వైద్యసేవలందాలి, పారిశుద్ధ్యం మెరుగుపడాలి
- జిజిహెచ్‌ను సందర్శించిన కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిజిహెచ్ ఒంగోలులో పేషంట్ల మౌలిక సదుపాయాలు, ఇతర అవసరాలను గుర్తించి 5 నుంచి పది కోట్ల రూపాయల విలువైన పనులు త్వరలో ప్రారంభిస్తామని, శానిటేషన్ మెరుగు పడాల్సిన అవసరాన్ని గుర్తించామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. జిజిహెచ్‌లో పేషంట్లకు అందుతున్న మౌలిక వసతులు, పారిశుద్ధ్య పరిస్థితుల స్వయంగా పరిశీలించారు. జిజిహెచ్‌లో డ్రైన్, ఇతర సౌకర్యాలను ప్రాంగణం మొత్తం తిరిగి పరిశీలించారు. డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను వారంలో తొలగించాలని, పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని, లేదంటే ఏజెన్సీపై



సేద తీరేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిజిహెచ్‌లో పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా వైద్య అధికారి, ఏపీఎంఎస్ ఐడిసీ మెడికల్ సూపరింటెండెంట్‌లతో కమిటీ వేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక అంశాలను పరిశీలించేందుకు జిజిహెచ్‌కు వచ్చామన్నారు. పేషంట్లు, వారి సహాయకులు

మిగతా 6లో




4 లో...

## చీరాలలో మెగా జాబ్‌మేళా: ఎమ్మెల్యే కొండయ్య

## ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: శుక్రవారం ఒంగోలులోనీ మంగమూరు రోడ్డు, మర్రిచెట్టు దగ్గర గల సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్‌ని గ్రంథాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట రాష్ట్ర పొగాకు సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, మెట్టు సుబ్బయ్య, స్వర్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





2 లో...

## ఎమ్మెల్యే వేగేశన ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

# నేషనల్ ఫెన్సింగ్ గేమ్‌కు సెయింట్ మెర్సీ విద్యార్థులు



బాపట్ల, మేజర్‌న్యూస్: నెల్లూరు బుచ్చిరెడ్డి పాలెంలోని సెయింట్ మేర్సీ జూనియర్ కళాశాల నందు 69 వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాల బాలికల ఫెన్సింగ్ క్రీడా పోటీలు ఈనెల 9, 10, 11 తేదీలలో నిర్వహించగా ఈ క్రీడా పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల బాల,బాలికల క్రీడాకారులు పాల్గొనటం జరిగింది – ఈ క్రీడా పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొనగా వారిలో గుంటూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుండి ఒకరు బాపట్ల ఖేలో ఇండియ ఫెన్సింగ్ సెంటర్ నుంచి ముగ్గరు క్రీడాకారులు గెలుపొందటం జరిగింది. ఈ ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు ఈ డిసెంబర్ 21,22, 23,24,25 తేదిలలో మహారాష్ట్రాలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కాబ డినారు. ఈ సందర్భముగా గుంటూరు జిల్లా నుంచి ఎంపిక కాబడిన M.చేతనా సాయి, బాపట్ల ఖేలో ఇండియా నుంచి ఎంపిక కాబడిన కె. హరిన్ యువ కాంక్షే,ఏర్పిత, మేఘశ్రీ క్రీడాకారులను ఏపీ పీఈటి అండ్ పిడి గౌరవ అధ్యక్షులు CH. కొండయ్య, గుంటూరు జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీ M. గోపి, వెనిగండ్ల జిల్లా పరిషత్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్స్ మరియు ఖేల్ ఇండియా. కోచ్ లు కె. సంగీతా బాబు ఆర్. నాగ చిరంజీవి పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమావేశం

కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో భాగంగా, మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు శుక్రవారం కొల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలం పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటిని సంబంధిత శాఖాధికారులకు పంపించి,వేగంగా పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం అత్యంత కట్టుబాటుతో పనిచేస్తోందని,ప్రతి అర్జీపై పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ,మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజలు భారీగా హాజరయ్యారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య స్వయంగా పాల్గొని ప్రజల అర్జీలు స్వీకరించారు. మొత్తం 177 వినతులు అందగా, అందులో 140 ఇళ్ల నిర్మాణం, స్థలాలు,27 పింఛన్లు,10 పలు సమస్యలు ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా పాలన మా లక్ష్యమని ప్రతి అర్జీపై త్వరితగతిన చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఏఎంసి చైర్మన్ కౌతువరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సుబ్బయ్య, బిజెపి నాయకులు మువ్వల వెంకట రమణారావు, గంజి పురుషోత్తం, దోగుపర్తి వెంకట సురేష్, దర్శి నాగేంద్రమణి, గూడూరు శివరాం ప్రసాద్, ఉసిరిపాటి సురేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం దోనేపూడి లో గ్రామ సమీపంలో కొబ్బరి కాయలు లోడుతో వెళ్తున్న వాహనం శుక్రవారం తిరగబడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. వాహనంపై ఉన్న మొత్తం ఏడుగురిలో,ఇద్దరు సురక్షితంగా బయటపడగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి, వారిని 108 అంబులెన్స్ లో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ప్రమాద స్థలానికి చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు, క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని అధికారులు ఆదేశించారు.

## యానిమేటర్లు సమస్యలు పరిష్కరించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామ సంస్థల సహాయకులకు వేతనాలు పెంచాలని ఏ పి వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కె.ధనలక్ష్మి పేర్కొన్నారు. కర్లపాలెంలో కర్లపాలెం, పివిపాలెం మండలాల వి ఓ ఏ లకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న వివోఏలకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. అర్హులైన వారిని సీసీలుగా నియమి ంచాలన్నారు. రాజకీయ ఒత్తిళ్ళ ను అరికట్టి హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. వి ఓ ఏ ల రాష్ట్ర కమిటీ నాయకులు కుంచాల లక్ష్మీ,బాపట్ల,కొల్లూరు మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారతీయ భాషోత్సవాన్ని నిర్వహించిన గర్ల్స్ హైస్కూల్



వేటపాలెం, మేజర్‌న్యూస్: భారత దేశంలోని వివిధ భారతీయ భాషల పట్ల గౌరవాన్ని, నైపుణ్యాలను, సాంస్కృతిక అవగాహన మరియు జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం వేటపాలెం గర్ల్స్ హైస్కూల్లో శుక్రవారం భారతీయ భాషోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ. సరోజిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మ్యూజిక్ టీచర్ మంజులూరి సునీత భారతీయ సాంస్కృతిక వైవి ధ్యాన్ని తెలియజేయడం కోసం విద్యార్థినిలచే వివిధ రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయ వస్త్రధా రణతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. తెలుగు, హిందీ, సంస్కృత భాషా పండితులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏక త్వం భారతదేశ విశిష్ట లక్షణం అని, పాఠశాల దశలో మాతృభాషతో పాటు హిందీ, సంస్కృ తం, మరియు ఆంగ్ల భాషలు కూడా చక్క గా నేర్చుకున్నట్లయితే, దేశ, విదేశాల్లో కూడా భాషా సమస్యను అధిగమించి జీవితంలో స్థిరపడటా నికి మంచి అవకాశాలు లభిస్తాయని, జాతీయ సమైక్యతను సాధించడంలో బహు భాషా దినోత్సవాలు ముఖ్యపాత్ర వహిస్తాయని తెలియ జేశారు.



## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ – సీవీఏపీ (పీ–4) కార్యాలయంలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి, తాసిల్దార్ సలీమా, కర్లపాలెం డి టి శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి అనగానికి, శివప్రసాద్ కృతజ్ఞతలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఇసుకపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వర స్వామి వారి దేవస్థానము అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్‌లకు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దిది వెంకట అప్పలాచార్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనుల నిమిత్తము పుర ప్రముఖులు స్వామివారి భక్త బృందము మహిళా తల్లుల వినతుల మేరకు రెవెన్యూ శాఖ మంత్రివర్యుల అనగాని సత్యప్రసాద్ అనగాని శివప్రసాద్ స్వయముగా దేవాలయం దర్శించి భక్తులు కోరిన దేవాలయ అభివృద్ధి పనులు సత్వర అవసరము అని భావించి గ్రాంట్ దేవాదాయశాఖ ఇంజనీర్స్ అంచనా ప్రకారము దేవాదాయ శాఖ సర్వ శ్రేయోనిధి నిధుల (సిజిఎఫ్)నుండి రాష్ట్ర దేవాదాయశాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ద్వారా శాఖ ఉన్నతాధికారులనుండి 40 లక్షల రూపాయలు గ్రాంట్ గా మంజూరు చేయించటం పట్ల భక్తులు ఆనంద వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డికి మంత్రి అనగాని సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉరి వేసుకొని దంపతులు ఆత్మహత్య

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సంజీవయుని పేట సమీపంలోని అటవీ ప్రాంతంలో సారే మేకల శ్రీనివాసులు, శారద భార్యాభర్తలు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆలస్యంగా బయటపడింది దత్తిరపల్లికి చెందిన ఈ దంపతులు ఐదు నెలల క్రితమే అదృశ్యమయ్యారు. అప్పుల బాధతో ఇంటిని వదిలి వెళ్లిన వీరు ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ ఎస్‌కేసీఎం హైస్కూలును ఎంపీడీఓ డి.సురేష్ బాబు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలిం చారు.ఆయన విద్యార్థులతో పాటు క్యూలో నిలబడి,విద్యార్థులతో కలిసి భోజనం చేశా రు. మెనూ ప్రకారం భోజనం రుచిగా, శుభ్రముగా తయారుచేసారని అన్నారు. ఆ తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రమోదతో మాట్లాడి పాఠశాల లోని సమస్యలు తెలుసుకు న్నారు. కొన్ని తరగతి గదులకు మరమ్మత్తులు చేయాలని , ప్రహరీ గోడను ఏర్పాటు చేయాల ని, క్లాస్ రూమ్స్ క్రొత్తగా నాలుగింటిని ఏర్పాటు చేయాలని నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్‌కు గత 20 రోజుల క్రితం తెలియపరచగా, వెంటనే ఈ నెలాఖరుకు 60 లక్షల రూపాయల వరకు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు హెచ్ ఎం తెలిపారని ఎంపీడీఓ సురేష్ బాబు తెలిపారు.

## మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్‌పై శిక్షణ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏండ్లూరు డొంక పరిధిలోని జిల్లా మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు మహిళా ప్రాంగణ జిల్లా మేనేజర్ కె.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుండి 45 సంవత్సరాలు లోపు గల నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకో వాల్సింది గా ఆమె కోరారు. వివరాల కొరకు మొబైల్ నెంబర్లు 6302733492, 90008508 69లను సంప్రదించవలసినదిగా జిల్లా మహిళా ప్రాంగణ మేనేజర్ మాధవి కోరారు.



## ప్రభుత్వ కళాశాలలో రక్తదాన శిబిరం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్‌ని జిజిహెచ్ మార్కాపురం బ్లడ్ బ్యాంక్ వారు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఇందులో 11 మంది అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అంగన్‌వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



## చీరాల రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

### ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక తనిఖీలు



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల రైల్వే స్టేషన్‌లో శుక్రవారం పూరీ%-%తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలులో పోలీసులు నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులు కలిసి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రైలు జనరల్ బోగీలో అనుమానాస్పదంగా కనిపించిన ఒక బ్యాగ్‌ను పరిశీలించగా, అందులో ౮71 గంజాయి చాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని రైలులో ఈ గంజాయి ఎవరు తరలిస్తున్నారు? ఎక్కడికి పంపిస్తున్నారు? అనే దానిపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నామని సంబంధిత అధికారులు తెలిపారు.

## మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయం

పొదిలి, మేజర్‌న్యూస్: వెనుకపడ్డ ప్రాంతమైన మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల శుక్రవారం మండలంలోని తుమ్మ గుంట గ్రామంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పట్టణ మండలం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్ వద్ద ధర్నా, నేతలు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టరేట్ దగ్గర అంగన్వాడీలు మహా ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లాలోని 13 ప్రాజెక్ట్ నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ధర్నాలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వై సత్యవతి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాలు రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బరావమ్మ పాల్గొని ప్రసంగించారు. ఈ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 42 రోజుల చారిత్రక సమ్మెలో ముఖ్యమంత్రితో సహా మా సమ్మెలో పాల్గొని మీరు చేసేది న్యాయమైనదే మేము అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అంగన్వాడీలకు వేతనం ఒక్క రూపాయి కూడా పెంచలేదు. వివిధ రకాల వ్యాపల తోటి పని భారాన్ని పెంచారు మినీ లకు మెయిన్ చేస్తూ జీవో ఇచ్చిన ఇంకా వేతనాలు మినీ వేతనాలు వేస్తున్నారు వెంటనే మెయిన్ వాళ్ళకి వేసినట్లుగా వేతనాలు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వం జీవో సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం 1972 ఆక్ట్ ప్రకారం ఇవ్వాలని రిటైర్మెంట్ అయిన వారికి అందరికీ చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ కొండారెడ్డి, ప్రాజెక్ట్ జిల్లా కమిటీ సభ్యులు ఎన్. ధనలక్ష్మి, కెవి సుబ్బమ్మ పోలమ్మ, ఆదిలక్ష్మి, శేషమ్మ, సంక్రాంతి కుమారి మల్లేశ్వరి మున్నా షోభ ఎల్లమ్మ తిరుపతమ్మ, సిఐటియు జిల్లా నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, మాలకొండయ్య, పంక సుబ్బారావు, రాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు ప్రోగ్రాం ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా స్టేట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అతిథి ఉపన్యాసం చేస్తూ అనేక సమస్యలకు పరిష్కారం ఎన్ఎస్-ఎస్ మార్గమని ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారానే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటారని అలాగే సామాజిక రుగ్మతలను ఎన్ఎస్ఎస్ చైతన్యం చేస్తుందని బాల్యవివాహాలు నిరక్షరాస్యత మత్తుపానియాలో నిషేధానికి గ్రామాలలో పట్నాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చైతన్యం చేస్తారని ఈ విధంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్ట్రర్ ప్రొఫెసర్ బి.హరిబాబు, సమన్వయకర్త నిర్వాహకులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్‌లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్‌కి ఉత్తమ అవార్డులను ఉపకులపతి స్టేట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రోత్సహించిన అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు అందించారు.

## పేస్ ఎంబీఏ విద్యార్థులకు పారిశ్రామిక పర్యటన



టంగుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నటువంటి ప్రథమ సంవత్సర ఎంబీఏ విద్యార్థులకు పారిశ్రామిక పర్యటనలో భాగంగా చీమకుర్తికి చెందిన జైనేష్ గ్రానైట్స్ ఎక్స్పోర్ట్స్ నందు గ్రానైట్ కటింగ్స్, పాలిషింగ్, ఎక్స్పోర్ట్స్ సంబంధించిన విషయాలను ప్రత్యక్షంగా వీక్షించి అవగాహన పెంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి పారిశ్రామిక పర్యటన ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ వస్తుందని తెలియజేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ ఎకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులకు అకాడమిక్స్‌తో పాటు పారిశ్రామిక పర్యటన నాలెడ్జి ఎంతైనా అవసరం ఉందని తెలియజేశారు ఈ పారిశ్రామిక పర్యటనకు విద్యార్థులతో పాటు ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ మేరీ జోన్స్, ఇన్చార్జ్ డాక్టర్ పుష్పశ్రీ పాల్గొని విజయవంతం చేశారు.

## సర్వేరెడ్డిపాలెంలో ఎన్ఎస్ఎస్ మెగా క్యాంప్

### డాక్టర్ ఎన్.ఎస్.కల్యాణ్ చక్రవర్తి ట్రస్ట్ సహకారంతో నిర్వహణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ – 2, డాక్టర్ ఎన్ ఎస్ కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ సహకారంతో సర్వేరెడ్డి పాలెంలో మెగా క్యాంప్ నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రారంభమైన ఈ క్యాంప్ వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియజేశారు. వారం రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రోజు గ్రామంలో సర్వే నిర్వహించి, వివిధ విషయాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రెండో రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను తెలుసుకుని వారికి పుస్తకాలు, రాసుకునే అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. మూడో రోజు బుధవారం గ్రామంలోని వివిధ ప్రదేశాల్లో 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. శుక్రవారం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి, స్కూల్ విద్యార్థులకు యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంల్లో క్విస్ కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, పీవో వేణుగోపాల్, సర్వేరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఎం శ్రీను, సచివాలం డిజిటల్ అసిస్టెంట్ సుధీర్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ శ్రీనివాస, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన వై.వి.గౌతమ్‌అశోక్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి వైవి గౌతమ్ అశోక్ ఒంగోలు నియోజక వర్గ సమన్వయకర్త చుండూరు రవితో కలిసి శుక్రవారం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చుండిరి రవి గారు ఒంగోలు నియోజక వర్గంలో కోటి సంతకాల కార్యక్రమం గురించి వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి వివరించడం జరిగింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాబోయే రోజుల్లో మన పార్టీకి మంచి భవిష్యత్తు ఉంది కాబట్టి మీరంతా పార్టీని బూతు స్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని వైవి గౌతమ అశోక్‌కి సూచించారు. వీరితో పాటు కొత్తపట్నం మండలం ఎంపీపీ అంజి రెడ్డి, ఒంగోలు నగర అధ్యక్షుడు కటారి శంకర్, 44 డివిజన్ అధ్యక్షుడు మాల్యాద్రి, రాష్ట్ర నాయకులు జి. రజిని, మేరీ, జగన్మోహన్ రెడ్డిని కలవడం జరిగింది.

## గంజాయి, మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

### ఒంగోలు రైల్వేస్టేషన్, రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు - 11.5 కిలోల గంజాయి స్వాధీనం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, సిబ్బంది కలిసి మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం రాక్సీతో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. ఎర్నాకులమ్ ఎక్స్‌ప్రెస్‌లో పోలీసులు ఒంగోలు నుండి కావలి వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది తనిఖీలు చేపట్టగా సుమారు 11.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని అనిల్ కలో,(27) తమేరా గ్రామం, సమస్తాపూర్ జిల్లా, ఒడిశా, శిరోత్ జగత్ (35), తమేరా గ్రామం, సమస్తాపూర్ జిల్లా, ఒడిశా అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జీఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శివరామయ్య, సుదర్శన్, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice No. - 1488 to 1511/2025-26, Dt. 12-12-2025**


| | | 1488 to 1494/2025-26 | 1495 to 1511 / 2025-26 |
|---|---|---|---|
| 1. | Number of Works | 7 | 17 |
| 2. | Total value of works | Rs. 64.00 Lakhs | Rs. 343050 Lakhs |
| 3. | Download Start Time | 15.12.2025 @ 5.00 PM | 16.12.2025 @ 5.00 PM |
| 4. | Download End Time | 18.12.2025 @ 5.00 PM | 23.12.2025 @ 5.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph.: 98499 06600

Executive Engineer,
Ongole Municipal Corporation.

# చీరాలలో మెగా జాబ్‌మేళా: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు. చీరాల బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈ మేళాలో మొత్తం 17 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో నియామకాలకు అవకాశాలు కల్పించాయి. ఉద్యోగాల కోసం ఎదురు చూ టస్తున్న సుమారు 700 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు భారీగా తరలి వచ్చి ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో యువతకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్‌పై దృష్టి పెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. చీరాలలో కూడా మెగా జాబ్ మేళాల ద్వారా ఇప్పటికే వెయ్యికి పైగా నిరుద్యోగులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందటం సంతోషకరమని అన్నారు. యువత ప్రతిభను పెంచడానికి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రభుత్వం మరిన్ని కృషులు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్క యువతి యువకుల్లో నైపుణ్యం, ఉద్యోగం, భవిష్యత్తు సురక్షితంగా ఉండేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు ,కమిషనర్ అబ్దుల్ రషీద్, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్,. అధికారులు, ప్రజా ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఉమామహేశ్వర్‌ను కలిసిన ఎంపి

బాపట్ల, మేజర్‌న్యూస్: లోక్ సభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (RT&H) కార్యదర్శి వి. ఉమాశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల పార్లమెంట్ పరిధిలోని కీలకమైన గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టు గుంటూరు – నారాకోడూరు – తెనాలి – చందోలు – నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ రోడ్డు కనెక్టివిటీ డీపీఆర్ కు సంబంధించిన ప్రతిపాదిత అలైన్‌మెంట్ (మార్గం) ఆమోదం పెండింగ్‌లో ఉన్నందున, దానిని త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మార్గం పూర్తయితే నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ నుండి చేపల ఎగుమతులు, తీర ప్రాంత పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతాయని, స్థానిక ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు.



## డాక్టర్ శరణ్య ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని కె.కె.సి కాంప్లెక్స్ షాప్ నం.1లో డాక్టర్ శరణ్య ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్‌ను శుక్రవారం చీరాల శాసనసభ్యులు మాలకొండయ్య ప్రారంభించారు. స్థానికులకు మెరుగైన దంత వైద్య సేవలు అందించేందుకు ఈ దంత వైద్యశాల ఏర్పాటు చేయడం ఆనందకరమని ఎమ్మెల్యే తెలిపారు.



## పత్తి కొనుగోలుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్: కలెక్టర్

సూర్య ప్రతినిధి, బాపట్ల, మేజర్‌న్యూస్: పత్తి పంటను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవడానికి సి ఎం యాప్ లో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్తి పంట సేకరణకు ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. జిల్లాలోని పత్తి రైతులు గుంటూరు లేదా పల్నాడు జిల్లాలలో తమ పత్తి పంటను అమ్ముకోవచ్చన్నారు. ఇందుకోసం రైతులు ముందస్తుగా సి ఎం యాప్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. పది మండలాలలో పత్తి పంట సాగులో ఉందన్నారు. పత్తి అమ్ముకోదలిచిన రైతులు ముందుగా సీఎం యాప్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. తదుపరి కపాస్ కిసాన్ యాప్ లో తమకు ఇష్టమైన పత్తి కొనుగోలు కేంద్రం, ఏ తేదీలో సంబంధిత కేంద్రానికి తమ పత్తిని తీసుకువెళ్లాలో రైతులు ఎంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

# ఎరువులు, పురుగుమందుల షాపుల్లో తనిఖీ




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని బెస్తవారిపేట గ్రామంలో ని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు ఐవి రమణ మరియు బెస్తవారిపేట మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలు భాగంగా బెస్తవారిపేటలోనీ ఎరువులు మరియు పురుగు మందుల నిల్వల బోర్డు, బిల్లు బుక్కులు, స్టాక్ రిజిస్టర్స్, లైసెన్సులు అన్ని వెరిఫికేషన్ చేయడం జరిగింది. సరైన పత్రాలు లేకుండా ఉన్న ఎరువులను అమ్ముతున్నటువంటి మందులకు ధర రూ.118580లు అమ్మకము నిలుపుదల చేయడం జరిగింది, సరైన పత్రాలు చూపించి స్టాక్ రిలీజ్ చేసుకోవాలని యజమానులకు తెలపడం జరిగింది. యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు ఐవి రమణ మాట్లాడుతూ జి2, జి3 అనుమతి ఉన్న బయో పురుగు మందులు మాత్రమే అమ్మవలెనని షాపు డీలర్లకు తెలియజేశారు. అక్రమంగా ఎరువులు పురుగు మందులు అమ్మినట్లయితే అలాంటి వారి పైన శాఖపరమైన, కఠిన చర్యలు తీసుకొని బదలాయని హెచ్చరించడం జరిగింది. అనంతరం ఎరువు పురుగు మందుల డీలర్స్ సమావేశం నిర్వహించారు.



## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ ఉమామహేశ్వర్

❑ నేర నియంత్రణపై

**ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలి**

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్ పి ఉమామహేశ్వర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పోలీస్ నేర నియంత్రణ లోకీలక బాధ్యత తీసుకోవాలి అన్నారు. ప్రతి గ్రామంలో నేర నియంత్రణ పై దృష్టి సరించటానికి సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అని సూచించారు. వ్యాపార, వాణిజ్య ప్రాంతాల్లో తప్పనిసరిగా కెమెరా లు ఏర్పాటు చేయాలి అన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు, యువత కు విద్య పైన మక్కువ చూపే విధంగా సమాజం పై అవగాహన కలిపించాలి అన్నారు. విద్యార్థి దశ లో మాదకద్రవ్యాలు పై కలిగే నష్టాలు వారికి తెలియజేయాలి అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వని బంధనల ప్రకారం తప్పకుండా వాహనాలకు ధ్రువ పత్రా లు ఉండాలి అని సూచించాలి అన్నారు. అంతే కాకుండా మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదు అని సూచించాలి అన్నారు. అనంతరం చందోలు పోలీస్ సిబ్బంది చేసే ఉద్యోగ బాధ్యతలు బాగున్నాయి అని అభినందించారు. చందోలు లో ఎస్ ఐగా పనిచేస్తున్న ఎస్ ఐ శివకుమార్ ప్రజలకు తెలియజేసే విషయాలు బాగున్నాయి అని అభినందన తెలిపారు.

# పన్ను వసూలుపై ప్రత్యేక శ్రద్ధ వహించండి



కొమరోలు, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు పన్నువసులుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డివిల్పిఓ సుబ్బారావు శుక్రవారం నాడు మండలాన్ని సందర్శించిన సందర్భంగా తెలియజేశారు. సందర్భంగా స్థానిక డిప్యూటీ ఎంపీడీవో జెసి చెన్నారావు, జిఎస్‌డబ్ల్యుఎస్ మండల అధికారి ఎస్.ప్రసాద్‌లతో కలిసి పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలలో నిర్దేశించిన టార్గెట్ మేరకు ఇంటి పన్నులు తప్పక వసూలు చేయాల్సిందేనని, ఏమాత్రం మిగతా మండలాల కంటే వెనుక పడకుండా సిబ్బంది జాగ్రత్తగా చూసుకోవాలని, అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించి నెగిటివ్ రిపోర్ట్ రాకుండా చూసుకోవాలని, దానితోపాటు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి డంపింగ్ యార్డుల వద్ద పనితీరును మెరుగుపరచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధికి మారుపేరు మాజీ సైనికులు

**సూర్య ప్రతినిధి బాపట్ల**




క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధికి మారుపేరుగా ఉన్న మాజీ సైనికులు నేటి సమాజానికి ఆదర్శప్రాయులని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల పింఛన్ తదితర సమస్యల పరిష్కారం కొరకు స్పర్శ కార్యక్రమం శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ నిర్వహించింది. ఢిల్లీ, సికింద్రాబాద్ నుంచి జిల్లాకు వచ్చిన సైనిక సంక్షేమ బోర్డు, సైనిక సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అర్జీదారుల నుంచి లిఖిత పూర్వకంగా వినతి పత్రాలు స్వీకరించారు. కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్న మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల సమస్యలను అధికారులు అక్కడికక్కడే పరిష్కరించారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి విశేష సేవలందించిన మాజీ సైనికులు జీవించినంత కాలం దేశ సైనికులుగా గుర్తించి, గౌరవించాలని కలెక్టర్ చెప్పారు. దేశానికి సేవ చేయడంలో మాజీ సైనికులు ప్రధాన పాత్ర పోషించారని ప్రశంసించారు. మీ కుటుంబాలు ఆదర్శప్రాయమని, సాహసోపేతమైన కుటుంబాలుగా అభివర్ణించారు. మీ పిల్లల ప్రాణాలను పణంగా పెట్టి దేశ సైన్యంలోకి విడిచి పెడుతున్నారని ప్రత్యేకంగా అభినందించారు. అలాంటి మాజీ సైనికుల కుటుంబాల బాధ్యత నాపై ఉందన్నారు. జిల్లా సైనికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా నేనుండడం చాలా గర్వంగా ఉందని అభివర్ణించారు. ఆర్మీ ఫ్లాగ్ డే సందర్భంగా బాపట్ల జిల్లాలో రూ.17 లక్షలను విరాళాలుగా సేకరించి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచామన్నారు. మాజీ సైనికులు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. దేశ రక్షణలో మీ అనుభవాలను నేటి యువతీ, యువకులకు వివరిస్తూ వారిలో స్ఫూర్తి నింపాలని సూచించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ ఊరి నుండి ఆర్మీకి చాలామంది వెళ్లారని, భారత సైనికులు అంటే ఆ గ్రామంలో ఎంతో విలువనిస్తారని చెప్పారు. నా స్వగ్రామం అదే కావడం నాకు సంతోషదాయకమన్నారు. మాజీ సైనికుల సంక్షేమం కొరకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి గుణశీల, సికింద్రాబాద్ బోర్డు నుంచి సుబ్రహ్మణ్యం, ఆర్డీవో పి గ్లోరియా, మాజీ లెఫ్ట్ నంట్ కల్నల్ రహీం, మాజీ లెఫ్ట్ నంట్ కల్నల్ హనుమంతరావు, పర్యవేక్షకులు ఆనందరావు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు, తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి రామానాయుడ్ని కలిసిన గ్రామ రైతులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా వెలుగొండ ప్రాజెక్ట్‌లో నుంచి వచ్చిన నీటి ప్రవాహానికి కోతకు గురైంది. రైతులు పొలాలకువెళ్లే బండ్ల రస్తా రోడ్డు దెబ్బతిన్న కారణంగా యడవల్లి రైతులు, పొలాలకు వెళ్లలేని పరిస్థితి వచ్చిందని జన వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి యడవెల్లి తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఏరువా మల్లికార్జున రెడ్డి, మాజీ సర్పంచ్ యక్కంటి పోలిరెడ్డి, గ్రామ రైతులు కలిసి మంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పడిన గండ్లు పూడ్చి బాగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌కు 25 అర్జీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం నాడు జరిగిన ప్రజా దర్బార్ కు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 25 అర్జీలు వచ్చాయి. సంతనూతలపాడు, చీమ కుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల నుండి ప్రజలు తమ తమ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు వివరించి అర్జీలను అందజేశారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు తదితర వాటికి అధికంగా అర్జీలు వచ్చాయి. ఆయా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించనున్నట్టు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజలు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఓదుట్లలో 'జల సురక్ష'

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పూసలపాడు గ్రామం పంచాయతీ పరిధిలోని ఉందుట్ల గ్రామంలో జల సురక్ష మాసంలో భాగంగా శుక్రవారం జల సుర జల సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓహెచ్‌ఆర్ఎస్ ట్యాంకులను



శుభ్రం చేసి క్లోరినేషన్ చేయడం జరిగింది. బోర్ వెల్స్, చేతికి పంపుల వద్ద శుభ్రం చేయడం జరిగింది. గ్రామంలో నీటి సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో ఏ రంగనాయకులు సచివాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈఓఆర్డి జిల్లాని బాషా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాయక్, పంచాయతీ కార్యదర్శి రంగస్వామి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిడతల రాంభూపాల్ రెడ్డికి జంకె నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలో పిడతల రాంభూపాల్ రెడ్డి (మాజీ శాసనసభ్యులు గిద్దలూరు) పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూన్న ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి ఉన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించాలి

**సూర్య ప్రతినిధి బాపట్ల**

భూమి సమస్యలన్నిటిని అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. భూమి సమస్యలపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని నమోదైన అర్జీలపై కలెక్టర్ సమీక్షించారు. చుక్కల భూమిలో నమోదైన భూములను తొలగించాలంటూ వచ్చిన అర్జీలను ఆయన నిశితంగా పరిశీలించారు. చట్టబద్ధంగా తొలగించే ప్రక్రియపై ఆయన సుదీర్ఘంగా కమిటీతో చర్చించారు. రెవిన్యూ దస్త్రాలు, అడంగులు, తదితరమైన భూమి కి సంబంధించిన దస్త్రాలన్నింటిని పరిశీలించారు. చీరాల, మార్టూరు, పర్చూరు, చినగంజాం, చెరుకుపల్లి మండలాల నుంచి నమోదైన అర్జీలను పరిశీలించిన తదుపరి



పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సేవలో నమోదైన అర్జీలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, భూమి రికార్డుల శాఖ ఏడి అల్తాఫ్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, ఈ డి ఎం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్‌డబ్ల్యూఎస్ మండల అధికారిగా ఎన్.ప్రసాద్

కొమరోలు, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన పదోన్నతులలో గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులగా పని చేస్తూ డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి పొందిన ఎన్.ప్రసాద్, జిఎస్‌డబ్ల్యూఎస్ మండల అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలిలో పనిచేస్తున్న తాను పదోన్నతిపై కొమరోలు మండలానికి రావడం జరిగిందని, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ జిఎస్‌డబ్ల్యూఎస్ సిబ్బంది ద్వారా




మండల ప్రజలకు అందాల్సిన సేవలు సకాలంలో అందించటానికి తన వంతు కృషి చేస్తారని తెలియజేశారు. అలాగే మండలంలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది అందరూ కూడా బాధ్యతగా పనిచేసి సచివాలయం ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను సకాలంలో అందించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు కూడా గతంలో అధికారులకు ఏ విధంగా సహకరించారో, తనకు సహకరించి, సచివాలయాలలో సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.



## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నాయిబ్రాహ్మణ సోదరులు నిర్వహించే బార్బర్ షాపులకు ప్రతీ నెల 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి ధన్యవాదములు తెలియచేస్తూ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతివృత్తుల వారికీ కూటమి ప్రభుత్వం అన్నీ విధాలుగా అండగా ఉంటుందని, వెనుకబడిన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు తొండమల్ల బ్రాహ్మయ్య, రావిపాటి నాగరాజు, సింగరయ్య, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రామయ్య, రంగస్వామి, సుబ్రహ్మణ్యం, నాయీబ్రాహ్మణ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## హెూప్ పాస్టర్స్ పెలోషిప్ ఐక్య క్రిస్మస్ వేడుకలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం హెూప్ పాస్టర్స్ పెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ లాభన్ రాజు క్రైస్ట్ కమ్యూనిటీ చర్చి బిడారు దిబ్బలో ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రముఖ సమాజ సేవకులు కేర్ మినిస్ట్రీస్ సంస్థ స్థాపకులు మోపర్తి జాన్ పాల్గొని దైవసందేశము అందించారు. దైవసేవకులకు నూతన వస్త్రములు బహుకరించారు,బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బుడా చైర్మన్ సలగల రాజశేఖర బాబు లు ముఖ్య అతిధులుగా పాల్గొని శుభాకాంక్షలు అందించి సంతోషాన్ని పంచుకున్నారు.అనంతరం ప్రేమ విందు నిర్వహించారు.

## మహిళ వైద్యానికి 4 లక్షలు ఎల్‌వోసి మంజూరు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రోడ్డు 20 వ వార్డుకు చెందిన షేక్ రమాదేవి బోన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ వైద్య చికిత్స కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నది. ఈ నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులు శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని సంప్రదించారు. అత్యవసర పరిస్థితిని గుర్తించిన ఎమ్మెల్యే కేవలం 24 గంటల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో సిఎంఆర్ఎఫ్ క్రింద రూ.4లక్షలు విలువైన ఎల్వోసి మంజూరు చేయించినట్లు పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ తెలిపారు. ఆపద సమయంలో అండగా నిలిచినందుకు రమాదేవి కుటుంబ సభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: క్రిస్మస్ రాబోతోందనే సంకేతం, యేసు జననాన్ని ముందుగానే జరుపుకోవడమే సెమీ క్రిస్మస్ అని సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్ పి డి వెన్నెల అన్నారు శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక న్యాయస్థానాల సముదాయం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికిపాటి గిరిధర్ అధ్యక్షత వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా సీనియర్ న్యాయవాది మేక పూర్ణచంద్రరావు, న్యాయవాది కట్టుపల్లి కాకమ్మ,అలా సుష్మా స్వరూప,కీబోర్డ్ అలా అమూల్య ప్రత్యేకంగా పాటలు పాడి సంగీతాన్ని అందించి అలరించారు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పట్టణ లూథరన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ పుట్టా అబ్రహం ప్రత్యేకంగా క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెన్నెల





మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఘనంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి వి దేవి సాయి శ్రీవాణి, అడిషనల్ సివిల్ న్యాయమూర్తి వి గీతా భార్గవి, భారత్ అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# సార్వత్రిక ఆరోగ్య దినోత్సవం అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమం బాపట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఆరోగ్య హక్కు ప్రతి మనిషికి ఆరోగ్య సేవలు పొందే హక్కు ఉంది అని ఆరోగ్య సేవలు అందుబాటులో, అనుకూలంగా, ఆర్థికంగా సాధ్యంగా ఉండాలి అనిముందస్తు జాగ్రత్తలు –ప్రాధాన్యంవ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే, ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం అని ఆరోగ్య పరీక్షలు రెగ్యులర్‌గా చేయించుకో వాలి.ఆరోగ్య సేవలు అందరికీ చేరాలి.గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు అందేలా చూడాలి అని ప్రభుత్వం అందించే ఆరోగ్య పథకాలను ప్రతి కుటుంబం తెలుసుకొని, ఉపయోగించాలి.



పోషకాహారంపెద్దలు, పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు సరైన పోషకాహారం తీసుకోవాలిఅనిఐరన్, విటమిన్–ప్రోటీన్ వంటి పోషకాలు ఆరోగ్యానికి కీలకంఅని ఆరోగ్యమంటే కేవలం శరీరకమే కాదు మానసిక సమతుల్యత కూడా అవసరం. ఒత్తిడి తగ్గించుకోవడం, సానుకూల ఆలోచనలు, మంచి నిద్ర అవసరం,టీకాలు మరియు ఉచిత ఆరోగ్య కార్యక్రమాలుపిల్లలకు, పెద్దలకు అవసరమైన టీకాలు తప్పక వేయించాలిఅనికేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఆరోగ్య శిబిరాలను ఉపయోగించు కోవాలన్నారు. నిత్య వ్యాయామం,పొగాకు, మద్యం, డ్రగ్స్‌ను పూర్తిగా దూరం పెట్టడం,డయాబెటిస్, బీపీ, హృదయ సంబంధ వ్యాధుల నియంత్రణ, అనీమియా, బాల్య వివాహం నివారణ, పిల్లల పోషకాహారం మీద అవగాహన. అత్యవసర సేవల వినియోగం108 ఎమర్జెన్సీ, 104 ఆరోగ్య హెల్ప్‌లైన్ వంటి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రాథమిక ఫస్ట్ ఎయిడ్ జ్ఞానం ప్రతి కుటుంబానికి అవసరం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకే ట్ ఒట్ల రామారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే. బ్రహ్మానందం పి.ఎల్ .వి కట్ట శ్రీనివాస రావు, ఐల. మాణిక్యరావులు పాల్గొన్నారు.



## విజన్ మాడ్యూల్‌పై శిక్షణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం మహిళా సమైక్య మోడల్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్‌గా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మండలాన్ని మోడల్‌గా ఎంచుకొని పనిచేయుటలో భాగంగా విజన్ బిల్డింగ్ మాడ్యూల్–1 నాలుగవ రోజు ముగింపు కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులకు వ్యక్తిగతముగా, కుటుంబ గ్రామపరంగా ఇప్పటి వరకు సంఘం ద్వారా వారి వారి జీవితాల్లో వచ్చిన మార్పులు, పొందిన ప్రయోజనాలు, సాధించిన విజయాలు, సమకూర్చుకున్న ఆస్తులు, మరియు రాబోవు ఐదు సంవత్సరాలలో ఇంకా సంఘ సమావేశాలు నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, పొదుపులు, పుస్తక నిర్వహణ, రుణాలు అవసరాల ప్రాధాన్యత క్రమంలో ఎలా ఇవ్వాలి, తిరిగి రుణాల చెల్లింపు 100 శాతం ఉండేలా అనే అంశాలపై కార్యక్రమంలో సభ్యులు టీమ్‌లుగా ఏర్పడి ఒకరికొకరికి చర్చ ద్వారా తెలియ కోవటం జరిగిందని ఏపిఎం బలగాని శ్రీనివాస ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బి. శ్రీనివాస ప్రసాద్, సీసీలు.రామారావు, సుధాకర్, ఝాన్సీ, అకౌంటెంట్ హర్షణ, వివోఏలు గ్రామ సంఘ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ విద్యార్థుల పట్ల వివక్షత

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు గ్యారెంటీ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం 75 రోజులపాటు ప్రతి పాఠశాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3 35 వరకు విద్యార్థులకు పిరియడ్ల వారీగా సబ్జెక్టుల వారీగా ఆన్లైన్ నందు ప్రతిరోజు నమోదు చేయాలని విద్యార్థులకు ప్రతిరోజు పరీక్షలు హోంవర్క్ ఇవ్వాలని ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ అధికారులు రూపొందించినారు. కానీ జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రం మెటీరియల్ ఇవ్వక తప్పనిసరిగా ఎయిడెడ్ పాఠశాలలో ఈ కార్యక్రమ అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయుచున్నారు కానీ సర్వ శిక్ష అభియాన్ అధికారులు ఎయిడెడ్ విద్యార్థులకు మెటీరియల్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



## దళిత యువతులు నళిని, మాధురి కేసుల్లో నిందితులను అరెస్టు చేయాలి: నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలు జిల్లా కేంద్రంలో దళిత యువతులు నళినీ బలవన్నరణం, మాధురిని స్థంభానికి కట్టేసి కొట్టిన ఘటనల్లో నిందితులను తక్షణమే అరెస్టు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శు క్రవారం నాగేంద్రరావు కలెక్టర్ రాజా బాబును కలెక్టర్ చాంబర్లో కలిసి మాట్లాడారు. నళినీ బలవన్మరణం, మాధురిని స్థంభానికి కట్టేసి కొట్టిన ఘటనల గురించి వివరించారు. మృతురాలు నళినీ తన సూసైడ్ నోటులో మోసం గురించి, అతని తల్లితండ్రుల అభ్యంతరం గురించి రాసిఉన్నదన్నారు. అయినా పోలీసులు నిందితుల్ని అరెస్టు చేయలేదన్నారు. అదే విధంగా ఒంగోలు పట్టణంలోని నెహ్రూ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న ఎస్సీ మహిళ దార్ల మాధవి దాడి కేసులో కూడా న్యాయం చేయాలని కోరారు. బాధితులకు తక్షణ రిలీఫ్ మంజూరు చేయాలన్నారు. అనంతరం నీలం నాగేంద్రరావు డీఆర్ఓ ఓబులేసుతో కూడా నళినీ, మాధవి కేసుల గురించి చర్చించారు.

## స్నేహితుల సహకారంతో సేవా కార్యక్రమాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: పేదవారికి సహాయం చేసేందుకు ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనేక మంది పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు. బాపట్ల పట్టణంలోని బెస్తపాలెం కు చెందిన షేక్ మాసు అనారోగ్య కారణంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కుటుంబ పోషణ కోసం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్య క్షులు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో షాపులో గుమస్తాగా పని చేసే షేక్ మాసు వెన్నుపూస ఇబ్బందితో ఆరోగ్యశ్రీ పథకంపై ఆపరేషన్ చేయించుకు న్నారన్నారు. ఎటువంటి పని లేకపోవడంతో కుటుంబ పోషణకు ఆర్థిక భారం కావడంతో తమ సభ్యులు బాధితుడికి సహాయం చేయాలని



కోరగా పూర్తిస్థాయిలో సమాచారం తెలుసుకొని షేక్ మాసు కు ఆర్థిక సహాయం చేశామన్నారు. ప్రత్యేకంగా తమ సభ్యుడు ఇనపగోళ్ళ రంగా రావు మరో రెండు వేలు అదనంగా అందించా రని, కార్యక్రమంకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, బికె రమేష్,బండి శ్రీనివాసరావు, యలవల శ్రీనివాసరావు, బం డ్రెడ్డి అంకమ్మరావు, యర్రంశెట్టి పవన్, పెద్ద మళ్ళు శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిఈవోను కలిసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం శుక్రవారం నూతన జిల్లా విద్యాశాఖాధికారి డి.శ్రీనివాస సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిణా మాలపై ఆయనతో కూలంకషంగా చర్చించారు. వేటపాలెం ప్రైవేట్ స్కూల్స్ కన్సార్టియం కన్వీనర్ షేక్ అక్బర్ సర్దార్ మండల పరిధిలోని స్థానిక సమస్యలను డి.ఇ.ఒ దృష్టికి తీసుకువెళ్లారు. డిఈవో మాట్లాడుతూ విద్యార్థుల భద్రత, నాణ్యమైన బోధనపై ప్రతి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సూర్య స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ సురేష్, పీకేవి స్కూల్ కరస్పాండెంట్ సుదీప్, శ్రీ వివేక హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, త్రిబు ల్ కే స్కూల్ సత్యవాణి, శ్రీ సాయి స్కూల్ కరస్పాండెంట్ షేక్ అక్బర్ సర్దార్, వాసవి స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ భార్గవ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.



# జూనియర్ అసిస్టెంట్ బిఎల్ఓ విధులు నిలుపుదల చేయాలని తీర్మానం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆదిత్య కు బిఎల్ఓ విధులు చేయాలని ఉత్తర్వులు వచ్చినట్లు దానిని నిలుపుదల చేయాలని మండల పరిషత్ తీర్మానించిందని అధ్యక్షులు అంజిరెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎంపీపీ అంజిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అనుమతి లేకుండా ఆర్డిఓ బిఎల్ఓగా విధులు నిర్వహించాలని ఏ విధంగా ఉత్తర్వులు వచ్చిందని నిలదీశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను విరమిం చుకోవాలని మండలం తీర్మానించిందన్నారు.




మొంథా తుఫానుకు 590 టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామన్నారు. 766 ఎకరాలు నష్టం కలిగిందని అంచనా తయారు చేసి జిల్లా కార్యాలయంకు పంపడం జరిగిందన్నారు. 670 ఎకరాలలో ఆక్వా సాగు నష్టానికి గురైందన్నారు. మోటిమల గ్రామ పంచాయతీ పరిధిలో బీరంగుంటలో దళితుని భూమిలో నారును అధికారులు సరైన చర్య కాదని ఎలాంటి నోటీసులు ఉత్తర్వులు ఇవ్వకుండా ఏ విధంగా చేశారో వారికే అర్థం కావాలని అన్నారు. వివిధ శాఖలపై చర్చలు జరిగాయి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాలకృష్ణమూర్తి తహసీల్దార్ కే శాంతి ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# రూ.5 కోట్లతో రిమ్స్‌లో అభివృద్ధి పనులు

**మొదటి పేజీ తరువాయి** షెడ్డులు నిర్మించాల్సిన అవసరం ఉందన్న కలెక్టర్ పలు ప్రాంతాలను పరిశీలించారు. పాత కోవిడ్ షెడ్‌తో పాటు, ఎమర్జెన్సీ సమీపంలోనూ నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ సమీపంలో విశ్రాంతి షెడ్డుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఏపీఎంఎస్ ఐడీసీ అధికారులను ఆదేశించారు. అదే విధంగా మార్చురీ వద్ద వేచి వుండే వారి కోసం కూడా షెడ్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. జిల్లా జిజిహెచ్‌లో మంచి వైద్య సేవలు అందుతున్నందున అధికంగా పేషంట్లు వస్తున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలన్నారు. ఓపి కౌంటర్లు అన్నీ ఒకే చోట



ఉంటే బాగుంటుంది అన్న అభిప్రాయం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రులు అని నిర్లిప్తత రాకుండా కార్పొరేట్ తరహా సేవలు అందించాలని, ఆ మేరకు డిజైన్ ఉండాలన్నారు. డంప్ తరలింపు విషయంలో కార్పొరేషన్, ఏజెన్సీ మధ్య సమన్వయము ఉండాలని, ఈ మేరకు సూపరింటెండెంట్ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి ఓబులేసు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.మాణిక్యరావు, జిల్లా వైద్య అధికారి, డా.వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ డా.అశోక్ కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నిర్మల్ కుమార్, సిఎస్ఆర్ఎంఓ డా. మాధవీలత, ఎ.డి. అనిల్ కుమార్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్లు డా.తిరుపతి రెడ్డి, డా.ప్రభాకర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, కార్పొరేషన్ హెల్త్ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించిన డ్వామా పిడి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను, జరుప తలపెట్టిన పనులను శుక్రవారం నాడు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా జి జోసఫ్ కుమార్, స్థానిక ఎంపీడీవో ఎస్ సత్యం, ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల సంజీవరెడ్డి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కొమరోలు పడిదప్ప చెరువును పరిశీలించి, చెరువులో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టవచ్చు, చెరువు అభివృద్ధికి ఏ విధమైన నిధులను సమకూర్చే దానికి అవకాశం ఉందో స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బందితో కలిసి చర్చించడం జరిగింది. అనంతరం సిబ్బందితో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను గుర్తించి వెంటనే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని సిబ్బందికి సూచించడం జరిగింది. ప్రధానంగా గుర్తించే పనులలో రైతు వారి కుంటలను ఎక్కువగా ప్రోత్సహించి, వాటితో పాటు సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్ పనులను కూడా ఏర్పాటు చేసి మార్చి లోపు నిర్ణయించిన టార్గెట్ ను పూర్తి చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుని, బాధ్యతగా పనిచేసే ఉపాధి హామీ కూలీలకు పనిని కల్పించాలని తెలియజేశారు. అనంతరం గోపాలుని పల్లె గ్రామంలో మంజూరైన 2. 0 కాటిల్ షెడ్ ను పరిశీలించి సంబంధిత రైతురం గస్వామితో వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో బేస్తవారిపేట కోర్సు డైరెక్టర్ డాక్టర్ కే.హరికృష్ణ, ఏపిఓ మహాలక్ష్మి, ఈసీ రంగారెడ్డి, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## కళాశాలలో మోటివేషన్ స్పీచ్ కెరీర్‌పై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు మోటివేషన్ స్పీచ్ కెరీర్ బియాండ్ డిగ్రీ కార్యక్రమాన్ని హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ అండ్ అకాడమిక్ అండ్ హెచ్ఓడి హిందూ కాలేజ్ మేనేజ్మెంట్ అండ్ ఎంఆర్‌పి బాజీ బాబు వారి ఆధ్వర్యంలో కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆచారి అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. కార్యక్రమంలో ఏ విధంగా విద్యార్థులు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ అండ్ కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఫ్యూచర్ గోల్స్ ఎలా నిర్ణయించుకోవాలో చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు మృతి

పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పిట్లలవానిపాలెం నుండి చందోలు వెళ్ళు రోడ్డులో కొత్తపాలెం అడ్డరోడ్డు వద్ద రెండు ఎదురెదురు వాహనాలు ఢీకొనడం వలన బైక్ నడిపే ఇద్దరు వ్యక్తులు ప్రమాద స్థలంలోనే మరణించినారు. మృతులు షేక్ జాన్ సైదా చిన్నమట్లపూడి గ్రామానికి చెందిన వ్యక్తి మరి ఒకతను ఆట్ల భాను ప్రకాష్ పెద్దపల్లి గ్రామానికి చెందిన అతనిగా గుర్తింపు. ఘటన స్థలానికి చేరుకున్న చందోలు ఎస్ఐ వెంకట శివ కుమార్ క్షతగాత్రులను పిట్లలవానిపాలెం ప్రభుత్వ వైద్యశాలకు 108 వాహనం ద్వారాతరలించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కెజిబివి విద్యార్థినులకు స్టడీమెటీరియల్ అందజేత



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు స్వయంకృషి సేవాసంస్థ నాయబ్ రసూల్ అధ్వర్యంలో ఫిజియోథెరఫీ డాక్టర్ కలవకూరి వెంకటేష్ సహకారంతో స్టడీమెటీరియల్ ను శుక్రవారం మండల టిడిపి నాయకులు విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ స్వయంకృషి సేవాసంస్థను స్థాపించి సమాజసేవలు విద్యాభివృద్ధికి కృషిచేయడం అభినందనీయమన్నారు. విద్యార్థినులు కష్టపడి చదువుకుని పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి కెజిబివికి మంచిపేరు తీసుకురావాలని తెలిపి విద్యార్థినులకు స్టడీమెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమసుందరం, స్వయంకృషి సంస్థ ప్రతినిధి నాయబ్ రసూల్, డాక్టర్ కే.వెంకటేష్, నాయకులు కె.వెంకటకొండయ్య, కె.యేసు రత్నం, మహబూబ్ బాషా, పి.నరసింహులు, టి.యల్. నారాయణ, కోటిరెడ్డి, కెజిబివి సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



## అమ్మవారి దర్శనానికి బయలుదేరిన భక్తులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల పెద్ద పట్టపు పాలెంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లి ఆలయ బృందం 41రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కఠినమైన నియమ నిష్టలు ఉపవాసాలు పాటిస్తూ భవానీ దీక్ష విరమణ సందర్భంగా 60 మంది భవానీ అమ్మవారి భక్తులు ఇరు ముడితో విజయవాడ ఇంద్ర కీలాద్రిపై ఉన్న కనక దుర్గ అమ్మ వారి సన్నిదానానికి శుక్రవారం బయలుదేరారు. అమ్మవారి దర్శనం కోసం గురు భవానిలు ఆవల సోమ య్య గురు భవాని,ఆవల వాసు గురు భవాని,ఆవల రోశయ్య గురు భవాని,కొండూరు జయరాం గురు భవా నీల ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారిని సందర్శించి దీక్ష విరమణ చేస్తారు.

## కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరించిన ద్వారకా తిరుమలరావు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: పూర్వ విద్యార్థులు బృందం వర్తమాన విద్యార్థుల కోసం వివిధ రకాల పోటీలు నిర్వహించి వారిలో సృజన వెలికి తీయడం, ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేలా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీ యమని మాజీ డిజిపి, ప్రస్తుత ఏ.పీ.ఎస్. ఆర్టీసీ వైస్ చైర్మన్ ద్వారకా తిరుమలరావు అన్నారు. విజయవాడ లోని ఆర్టీసి కార్యాల యంలో శుక్రవారం ఆయన మండలంలోని బొద్దికూరపాడు జడ్పీ హైస్కూల్ 2000–01 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, ఆ బృందం నిర్వహిస్తున్న పలు రకాల కాంపిటేషన్స్‌కు సంబంధించిన పోస్టర్స్ ను ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి సృజనాత్మకత వెలికితీయటానికి ఎప్పటిక ప్పుడు ఆలోచనా విధానం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, గంగ వరపు శ్రీనివాసరెడ్డి, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సందర్శించిన తహసీల్దార్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామంలో గతంలో ఇచ్చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను మండల తాసిల్దార్ పి.మురళి శుక్రవారం ఫీడ్‌లో ఉన్న ఆ భూమిని సందర్శించి రైతులని పిలిపించి సమస్యను పరిష్కార మార్గం కోసం పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకుంటే వీలైనంత త్వరలో ఆ సమస్య తొలగిపోతుందని సూచించడం జరిగిందన్నారు. వీరితోపాటు వీఆర్వో రాకేష్ పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో సిఐ ప్రత్యేక పూజలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం ఓలో పట్టణ సీఐ రాంబాబు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఆలయ పురోహితులు సీఐ రాంబాబును తులసి మాల వేసి వేదమంత్రాలతో ఆయన్ను ఆశీర్వదించారు. ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ నెలకొని, హారతులతో పూజలు సాగాయి. స్థానిక ఆలయ కమిటీ తుపాలువతో సీఐ రాంబాబును సత్కరించారు.

## విద్యార్థులకు ఆర్థిక సాయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల లోని ముత్తుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులకు రిటైర్డ్ హెడ్మాస్టర్ కె. సాంబ శివరావు ఆర్థిక సహాయం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే .వన జాక్షి అధ్యక్షతన శుక్రవారం ఆయన తన వ్యక్తిగతంగా ఒక్కొక్క విద్యార్థికి రూ 2000 చొప్పున నగదును అందజేశారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ కే .సాంబశివరావు మాట్లాడుతూ తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులకు తన వంతు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎం .పున్నారావు, కర్రీ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేత

టంగుటూరు, మేజర్‌న్యూస్: నేడు ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు33 కె.వి సబ్ స్టేషన్ వర్క్ జరుగును కావున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ పి.రామకృష్ణ తెలిపారు. 33/కెవిఎస్ఎస్, రావి వారిపాలెం పరిధిలోని గ్రామాలు టంగుటూరు టౌన్, పసుకుదురు, రాయవారిపాలెం 33/11కెవిఎస్ఎస్ వెలగపూడి పరిధిలోని గ్రామాలు అనంతవరం, ఆలకూరపాడు, వెలగ పూడి, తాళ్లపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపేను న్నట్లు ఆయన తెలిపారు. రైతులు, వినియోగదారులు గమనించుకోవాలని ఏఈ రామకృష్ణ తెలిపారు.



## కెజీబీవీ పాఠశాలను సందర్శించిన ఆర్జేడి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో ఉన్న కస్తూరిబాయ్ బాలికల పాఠశాలను ఆర్జేడి లింగేశ్వర రెడ్డి శుక్రవారం సందర్శించారు. తొలుత ఉపాధ్యాయుల హాజర పట్టికలను పరిశీలించారు. విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థి విద్య రీతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు విద్య అర్థమయినీతుల బోధించాలని సూచించారు. విద్యార్థులు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్జెడి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పాటిస్తున్నారా లేదా అని పాఠశాల ప్రత్యేక అధికారి పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్.స్రవంతిని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

## రైతుకు లబ్ధి చేర్చడమే ప్రభుత్వలక్ష్యం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుందని మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి (సమర) అన్నారు. ఖరీఫ్ సీజన్ పండించిన సన్నరకాలను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని తాసిల్దార్ బివి రమణారావు, మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు, రెండు సొసైటీల పరిధిలోని అన్ని గ్రామాల్లో, రైతులను మద్దతు ధరకు అమ్ముకోవాలని, అన్ని ఆర్.యన్.కేలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఏఓ తెలిపారు.

## ఏపిలో దివ్యాంగుల అడ్డంకుల తొలగింపు పథకాల అమలుకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపిలో దివ్యాంగుల అడ్డంకుల తొలగింపు పథకాల అమలకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా దివ్యాంగుల అడ్డంకులు తొలగించి, సార్వత్రిక ప్రాప్యత కల్పనకు ప్రవేశపెట్టిన సుగమ్య భారత్ అభియాన్ పథకం క్రింద లబ్దిదారులు, నిధులు, ఆధునిక సాంకేతికలు, అవగాహనా కార్యక్రమాల గురించి ప్రస్తుత మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయక మంత్రి బి.యల్ వెర్మ వివరణ ఇచ్చారు. దివ్యాంగులకున్న అన్ని అడ్డంకులు తొలగించి, సార్వత్రిక ప్రాప్యత కల్పన అనగా సులభంగా అన్ని చర్యలు చేసుకోనేదానికి సుగమ్య భారత్ అభియాన్ పథకాన్ని కేంద్రం 3-12-2015 తేదీన ప్రవేశపెట్టిందని, ఈ ప్రధక ప్రధాన లక్ష్యం అవరోదాలు లేని సమాజాన్ని సృష్టించడమని, దీని క్రింద దివ్యాంగుల కొరకు పాటశాలలు -వైద్యశాలలు - ప్రభుత్వ భవనాలు - కార్యాలయాలలో భౌతిక అవరోధాలు తొలగించడం, విమానాశ్రయాలు - రైల్వే స్టేషన్లు - బస్సులు - టాక్సీలు - రైళ్ళు మొదలగు వాటిలో రవాణా మార్గాలను అందుబాటులో వుంచడం, వెబ్ సైట్లు - టి.వి. కార్యక్రమాలు - ఇతర సమాచార వనరులను ఏర్పాటు చేయబడుచున్నాయని తెలిపారు. ఆయా కార్యక్రమాలను బట్టి రాష్ట్రాల కోరికపై ఆర్ధిక సహాయం ఇవ్వబడునని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేయు ప్రధాన సంస్థ, కృత్రిమ అవయవాల తయారీ కార్పొరేషన్ దివ్యాంగులకు అవసరమైన నాణ్యమైన, ఆధునిక సహాయక పరికరాలను సరఫరా చేస్తుందని, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను కల్పిస్తుందని తెలిపారు. డిపార్టుమెంట్లు 'అవగాహన కల్పన - ప్రచార పథకం' క్రింద జాతీయ- ప్రభుత్వ- విద్యా సంస్థలు, ప్రాంతీయ కేంద్రాల ద్వారా పలు అవగాహన కార్యక్రమాలను నిర్విహిస్తాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.



## డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక 46వ డివిజన్ లంబాడిడొంకలో ఒడా నిధులు రూ.40లక్షలతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన డ్రైనేజీల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. లంబాడిడొంక, అంజయ్యరోడ్డులో రెండు ప్రాంతాలలో ఈ డ్రైనేజీలను నిర్మించనున్నారు. ఈసందర్భంగ ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ నగరంలో ప్రాధాన్యత క్రమంలో అన్నీ డివిజన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, కార్పొరేషన్ ఇంజినీర్ ఏసయ్య,పలువురు కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ సేవలందించాలి: జెసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల దృక్పథం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ చెప్పారు. శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలోని తన చాంబరులో ఆర్టీసీ, రిజిస్ట్రేషన్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సకాలంలో బస్సులు గమ్యస్థానాలకు చేరేలా, బస్టాండ్లలో టాయిలెట్లు, ఇతర మౌలిక వసతుల నిర్వహణపై మరింత దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్స్ బుకింగ్, డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి సులభంగా, సత్వరం సేవలు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశాల్లో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జి.సత్యనారాయణ, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలపై మైనింగ్ శాఖ దూకుడు

చిన్నగంజాం మేజర్‌న్యూస్ : చిన్నగంజాం మండలంలోని సోపిరాల, మోటుపల్లి గ్రామాల పరిధిలోని సర్వే నంబర్లు 128, 129, 828, 829ల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జిల్లా మైనింగ్ అధికారులు వెంటనే స్పందించారు. సోపిరాల, చిన్నగంజాం గ్రామాల రైతులు కలిసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన విన్నపంలో, మోటుపల్లి మాజీ సర్పంచ్ వడ్లమూడి సత్యనారాయణ అతని అనుచరులతో కలిసి రాత్రివేళల్లో జెసీబీలు, ట్రాక్టర్లతో భారీ స్థాయిలో ఇసుకను తవ్వి విక్రయిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు 50 ట్రాక్టర్లపాటు ఇసుకను లోడ్ చేసి ఒక ట్రాక్టర్‌కు రూ.3 వేలు తీసుకొని అక్రమంగా అమ్ముతున్నారని ఆరోపించారు. ఆ ఇసుకను లారీల ద్వారా తెలంగాణకు తరలిస్తున్నట్లు కూడా రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇసుకను భారీగా తవ్వడం వల్ల ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడి, వ్యవసాయ భూములకు నీరు చేరే మార్గాలు దెబ్బతిన్నాయని, పంటల భద్రతకు ఉపయోగపడే ఇసుక దిబ్బలు పూర్తిగా తొలగిపోయాయని తెలిపారు. అంతేకాక



రైతులు అడ్డుకట్టవేయడానికి ప్రయత్నిస్తే ఎస్‌సి, ఎస్‌టి కేసులు పెడతానని బెదిరింపులు వస్తున్నాయని రైతులు కలెక్టర్‌కు విన్నవించారు.

### కలెక్టర్ ఆదేశాలతో పరిశీలన

కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా మైనింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. అక్కడ జరిగిన అక్రమ తవ్వకాలపై భూమి గత 5 సంవత్సరాల నాటి స్థితి, ప్రస్తుతం ఉన్న స్థితి మధ్య తేడాలను పరిశీలించారు. ఎంత ఇసుక అక్రమంగా తవ్వబడిందో ఖచ్చితమైన కొలతలు వేశారుభూమిలో ఏర్పడిన గోతులు, దెబ్బతిన్న నీటి ప్రవాహ మార్గాలపై వివరాలు సేకరించారు. రెవెన్యూ అధికారులను ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు మైనింగ్ శాఖ అధికారులు మొత్తం నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తెలిపారు.

### అక్రమ తవ్వకాలకు కఠిన చర్యలు తప్పవు

ఈ సందర్భంగా జిల్లా మైనింగ్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, పోరంబోకు భూముల్లో ఇసుక తవ్వితే కఠిన చర్యలు తప్పవు పట్టా/అసైన్డ్ భూముల్లో తవ్వకాలకు కూడా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అక్రమ రవాణా, నిల్వ, తవ్వకాలపై ప్రత్యేక దళాలు నిరంతరం పరిశీలనలో ఉంటాయని తెలిపార. ్రైతుల భూములకు, సాగుకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# 15న భారతరత్న మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

### 'అటల్ - మోడీ సుపరిపాలన' యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్‌కు ఆహ్వాన పత్రికను అందజేసిన నేతలు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 11 నుంచి 25 వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో సెగ్గం శ్రీనివాసరావు తన అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 15 సోమవారం సాయంత్రం 4 గంటలకు నగరంలో వెంగముక్కలపాలెం కూడలి వద్ద భారతరత్న మాజీ ప్రధాని వాజ్పేయి విగ్రహావిష్కరణ జరుగుతుందని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, తదితర రాష్ట్ర నాయకులు, విచ్చేస్తున్నారని తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. మరియు కార్యక్రమానికి విచ్చేసే ముఖ్య అతిథి ఎవరనేది ప్రధాన కార్యాలయం నుంచి సమాచారం రాగానే పత్రికా ముఖంగా తెలియచేస్తామని సెగ్గం శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డి, పీవీ శివారెడ్డి, యోగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమరసింహం, రాయపాటి అజయ్, బొద్దులురి ఆంజనేయులు, పువ్వాడ దామోదర్, సీతారామయ్య, గుర్రం సత్యనారాయణ, రాజశేఖర్, నరాల శ్రీనివాసరెడ్డి, పిన్నంటి తిరుమల రావు, సింగోతు రాజేష్ వర్మ, బి. విజయ రావు, జిల్లెలముడీ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబును ప్రకాశం భవన్‌లో ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# 2026లో వెలిగొండ పూర్తి





**మొదటి పేజీ తరువాయి** 45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్లు పనులు పూర్తి చేసినట్లు వివరించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం 456 కోట్లతో టెండర్లు ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ డిసెంబర్ లోనే పనులు మొదలుపెట్టి, సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించామన్నారు. తీగలేరు కెనాల్ కు సంబందించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి, గేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నల్లమల సాగర్ ముంపుతో 9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టామన్నారు. మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి, లైనింగ్ పనులు కొత్త లక్ష్యాలు నిర్దేశించి వేగంగా చూస్తున్నామన్నారు. కూటమి హయాంలో పనుల పురోగతి ఇలా ఉండగా వెలిగొండ ప్రాజెక్టుకు ఉత్తుత్తి ప్రారంభం చేసి, జాతికి అంకితం చేసిన జగన్ చరిత్రహీనుడుగా మిగిలిపోయాడన్నారు. ఆర్ధిక పరిస్ధితి సహకరించకపోయినా, జగన్ విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారని ఆయన సోదాహరణంగా చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించి, పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు అనుక్షణం మమ్మల్ని ప్రోత్సహిస్తూ పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ముందు నిర్ణయించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి రామానాయుడు చెప్పారు. 2026 నాటికి వెలిగొండ పూర్తి చేసి నల్లమలసాగర్‌ను కృష్ణాజలాలతో నింపుతామని ఆయన స్పష్టం చేశారు.

# సార్వత్రిక ఆరోగ్య దినోత్సవం అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమం బాపట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఆరోగ్య హక్కు ప్రతి మనిషికి ఆరోగ్య సేవలు పొందే హక్కు ఉంది అని ఆరోగ్య సేవలు అందుబాటులో, అనుకూలంగా, ఆర్థికంగా సాధ్యంగా ఉండాలి అనిముందస్తు జాగ్రత్తలు -ప్రాధాన్యంవ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే, ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం అని ఆరోగ్య పరీక్షలు రెగ్యులర్‌గా చేయించుకోవాలి.ఆరోగ్య సేవలు అందరికీ చేరాలి.గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు అందేలా చూడాలి అని ప్రభుత్వం అందించే ఆరోగ్య పథకాలను ప్రతి కుటుంబం తెలుసుకొని, ఉపయోగించాలి.




పోషకాహారంపెద్దలు, పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు సరైన పోషకాహారం తీసుకోవాలిఅనిఐరన్, విటమిన్-ప్రోటీన్ వంటి పోషకాలు ఆరోగ్యానికి కీలకంఅని ఆరోగ్యమంటే కేవలం శారీరకమే కాదు మానసిక సమతుల్యత కూడా అవసరం. ఒత్తిడి తగ్గించుకోవడం, సానుకూల ఆలోచనలు, మంచి నిద్ర అవసరం,టీకాలు మరియు ఉచిత ఆరోగ్య కార్యక్రమాలుపిల్లలకు, పెద్దలకు అవసరమైన టీకాలు తప్పక వేయించాలిఅనికేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకోవాలన్నారు. నిత్య వ్యాయామం,పొగాకు, మద్యం, డ్రగ్స్‌ను పూర్తిగా దూరం పెట్టడం,డయాబెటిస్, బీపీ, హృదయ సంబంధ వ్యాధుల నియంత్రణ, అనీమియా, బాల్య వివాహం నివారణ, పిల్లల పోషకాహారం మీద అవగాహన. అత్యవసర సేవల వినియోగం108 ఎమర్జెన్సీ, 104 ఆరోగ్య హెల్ప్‌లైన్ వంటి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రాథమిక ఫస్ట్ ఎయిడ్ జ్ఞానం ప్రతి కుటుంబానికి అవసరం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ ఓట్ల రామారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే. బ్రహ్మానందం పి.ఎల్ .వి కట్ట శ్రీనివాసరావు, ఐల. మాణిక్యరావులు పాల్గొన్నారు.



## రిక్షా కార్మికులకు రగ్గులు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం యాక్షన్ టవర్స్ నిర్వాహకులు హైదరాబాద్ వలి తన తండ్రి మాజీ సైనికుడు అబ్దుల్ రజాక్ జ్ఞాపకార్థం కర్లపాలెంలోని రిక్షా కార్మికులకు చలికాలంను పురస్కరించుకుని రగ్గులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ మానవ సేవయే దేవుడి సేవగా భావించి పేదలకు సేవ చేస్తున్నామన్నారు.కరోనా సమయంలో గిరిజనులకు అన్నదానం,అగ్నిప్రమాదంలో గృహాలు కాలిపోయిన వారికి నిత్యావసర సరుకులు, సామాగ్రి,దుప్పట్లు, పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠశాలలకు కుర్చీలు,రేకలు, వేసవి కాలంలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రం, పోలీసులకు హెల్మెట్ లు తదితర సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వలి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,బాజి తదితరులు పాల్గొన్నారు




## లాయర్ శివ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పాత బస్టాండ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ బజార్ నందు శుక్రవారం ప్రముఖ లాయర్ శివ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివ మాట్లాడుతూ అందరూ క్రీస్తు మార్గంలో నడవాలని, క్షమించే గుణం ఉండాలని ప్రతి మనిషి లో క్షమా ఓర్పు దయ కలిగి ఉండాలని కోరారు.ఈ వేడుకలలో భాస్కరరావు, శివ, చంటి, సురేష్, కిషోర్ దేవరకొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల సహకారంతో సేవా కార్యక్రమాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: పేదవారికి సహాయం చేసేందుకు ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనేక మంది పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు. బాపట్ల పట్టణంలోని బెస్తపాలెం కు చెందిన షేక్ మాసు అనారోగ్య కారణంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కుటుంబ పోషణ కోసం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో షాపులో గుమస్తాగా పని చేసే షేక్ మాసు వెన్నుపూస ఇబ్బందితో ఆరోగ్యశ్రీ పథకంపై ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. ఎటువంటి పని లేకపోవడంతో కుటుంబ పోషణకు ఆర్థిక భారం కావడంతో తమ సభ్యులు బాధితుడికి సహాయం చేయాలని కోరగా పూర్తిస్థాయిలో సమాచారం తెలుసుకొని



షేక్ మాసు కు ఆర్థిక సహాయం చేశామన్నారు. ప్రత్యేకంగా తమ సభ్యుడు ఇనపగోళ్ళ రంగారావు మరో రెండు వేలు అదనంగా అందించారని, కార్యక్రమంకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, బికె రమేష్,బండి శ్రీనివాసరావు, యలవల శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, యర్రంశెట్టి పవన్, పెద్దమళ్ళ శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ నాయకుల సమావేశంలో ఆర్డీవో గ్లోరియా

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించిన ఆర్డీఓ గ్లోరియా,తహశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్. ఆర్టీవో గ్లోరియా మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో అన్ని పార్టీల అభ్యర్థులు నాయకులు అధికారులకు సహకరించాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో ఎన్నికల నియమా వారిపై అన్ని పార్టీల అభ్యర్థులు నాయకులు అవగాహన కలిగి ఉండాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



## డిఇఓని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం శుక్రవారం నూతన జిల్లా విద్యాశాఖాధికారి డి. శ్రీనివాస సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిణామాలపై ఆయనతో కూలంకషంగా చర్చించారు.వేటపాలెం ప్రైవేట్ స్కూల్స్ కన్సార్టియం కన్వీనర్ షేక్ అక్బర్ సర్దార్ మండల పరిధిలోని స్థానిక సమస్యలను డి.ఇ.ఓ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా డి.ఇ.ఓ మాట్లాడుతూప్రభుత్వం నిర్ణయించిన విద్యా ప్రమాణాలకు అనుగుణంగా పాఠశాలల నిర్వహణ ఉండాలి. విద్యార్థుల భద్రత, నాణ్యమైన బోధనపై ప్రతి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టాలి" అన్నారు. కార్యక్రమంలో సూర్య స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ సురేష్, పీకేవి స్కూల్ కరస్పాండెంట్ సుదీప్, శ్రీ వివేకా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, త్రిబుల్ కే స్కూల్ సత్యవాణి, శ్రీ సాయి స్కూల్ కరస్పాండెంట్ షేక్ అక్బర్ సర్దార్, వాసవి స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ భార్గవ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: పేదలకు సాయం చేయటం మానవతా దృక్పదం. రిలైబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో 400 మంది రామయ్య వికలాంగుల కాలనీ వారికీ నిత్యావసర సరుకుల పంపిణీ పేదలకు తోచిన సాయం చేయటం ప్రతి ఒక్కరి భాద్యతని, అది మానవతా దృక్పదాన్ని తెలియజేస్తుందని ఎస్ విజయమ్మ. జిల్లా. వైద్య ఆరోగ్య శాఖ అధికారి. బాపట్ల తెలిపారు. గురువారం వెదుళ్లపల్లి బాపట్ల రామయ్య వికలాంగుల కాలనీ రిలైబుల్ ట్రస్ట్ ట్రస్ట్ ఆద్వర్యంలో క్రిస్‌మస్ పర్వదినాలను పురస్కరించుకుని పేదలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని ఎస్ విజయమ్మ. జిల్లా. వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారికి, పేదలకు సహాయ సహకారాలను అందిస్తే సమాజంలో పేదరికంను అరికట్టవచ్చని తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలైబుల్ ట్రస్ట్ ట్రస్టీ తుపాకుల రవిసత్యానందం తన ఉదారతను చాటుకుని రామయ్య వికలాంగుల కాలనీలోని దివ్యంగులకు నెలకు సరిపడా బియ్యం బస్తా, కందిపప్పు, నూనె, గోదుమపిండి, కారం, ఇతర నిత్యావసరాలను అందించటం సంతోషకరమని తెలిపారు. ట్రస్ట్ రవి సత్యానందం మాట్లాడుతూ తాముచదువుకుంటున్న రోజులనుంచి పేదలకు సహాయం చేయటం అలవాటని తన తోటి స్నేహితులతో కలిసి అప్పుడప్పుడు ఇటువంటి సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటామన్నారు. గతంలో ఇదేవిధంగా హైదరాబాద్, ఏటూరు నాగారం, ఖమ్మం, మల్కాపురం, తదితర ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు, నిత్యావసరాల పంపిణీ, విద్యార్థులకు స్కూల్ కిట్‌లు, తాగునీటికి బావులు తవ్వించటం, వరద బాదితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో రామయ్య వికలాంగుల కాలనీకి చెందిన 400 మంది పేదలకు నిత్యావసరాల పంపిణీ చేశారు.






## సెయింట్ ఆన్స్ ఫార్మసీ విద్యార్థుల రక్తదానం

వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు శుక్రవారం జరిగిన ఉచిత రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. వైఎస్‌డిఎఫ్, యస్‌ఎస్‌బ్యాంక్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని ప్రిన్సిపాల్ డా. వి.వి. నాగేశ్వరరావు ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానమని విద్యార్థులకు సందేశమిచ్చారు. 30 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. చీరాల ఏరియా ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ ఇన్‌చార్జ్ డా. యు. తిరుమలరావు బృందం పాల్గొంది. బి. వినయ్‌కుమార్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.



## క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి వారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు అభినందనీయులని ముస్లిం సమైక్య వేదిక జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కర్లపాలెం లోని నిరుపేద మహిళకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. షేక్ మస్తాన్ ,,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పఠాన్ కరిముల్లా, బహదూర్ బాష ,షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాధస్వామి దేవస్థానంలో భోజనవితరణ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలో తిరుమలకొండపై వెలసిన అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీదేవిభూదేవి సమేత తిరుమలనాధస్వామి దేవస్థానంలో శుక్రవారం జినుగువారిపల్లె గ్రామానికి చెందిన స్వామి వారి సేవకులు పత్తిరామ్మూర్తి తండ్రి పెదవెలుగొండయ్య జయంతి సందర్భంగా కార్మికులకు గ్రామస్థులకు బోజనవితరణ చేశారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో ప్రత్యేక పూజలుచేసి నైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి అనంతరం భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు, స్థానికులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి: ఏపూరి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల అభివృద్ధి కోసం రోడ్ల నిర్మాణానికి 10 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించిన శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు కు కూటమి నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు అన్నారు.కర్లపాలెం మండల మండల పార్టీ కార్యాలయంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్య కర్తలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ నిరంతర కృషితోనే ఈ నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మండల అభివృద్ధి కోసం కూటమి పార్టీల నాయకులు ఏకతాటిపై పని చేస్తుండటం హర్షణీయమని అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షులు పి. చంద్రశేఖర్ రెడ్డి, చిలకల సురేంద్ర, ప్రధాన కార్యదర్శి షేక్ బాజి,ఎస్టీ సెల్ అధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, ఎస్సిసెల్ అధ్యక్షులు మల్లెల శామ్యూల్,మహిళా అధ్యక్షురాలు ఇసగంటి సునీత ,ఉపాధ్యక్షులు పిట్టు ఊర్లమ్మ యువత అధ్యక్షులు అట్ల బాల శంకరరెడ్డి నాయకులు మాడా శ్రీనివాసరావు,మద్దిబోయిన బుల్లియ్య, పిట్ల వసంతరెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి, రామరాజు, కట్టా సుజాత,పఠాన్ అహ్మద్ బాష,జిలాని,కరిముల్లా ఖాన్,చీరాల రెడ్డంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కి వేతనాలు పెంపు ఇతర సమస్యల వెంటనే పరిష్కరించాలని కోరుతూ బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద ఏఐటియుసి జిల్లా కన్వీనర్ సింగం వాణిశ్రీ అధ్యక్షతన శుక్రవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వేతనాలు పెంచాలని 1810 మినీ అంగన్వాడి సెంటర్లను అంగన్వాడి సెంటర్ మార్చాలని, సంక్షేమ పథకాలు అమలకు సెంటర్ నిర్వహణకు ఫోన్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుంచి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు అన్నారు 2023 డిసెంబర్ 42 రోజులు పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పిలుస్తామని సమస్యలు పరిష్కరిస్తామని యూనిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు పెంచలేదని. ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులను ఇచ్చి భర్తీ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సూపర్వైజర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## శక్తి టీంపై అవగాహన

చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల సబ్ డివిజన్ శక్తి టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రసాద్‌నగర్ వేటపాలెం మండలం, బాపట్ల జిల్లాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో పిల్లలు, మహిళలు, వృద్ధుల రక్షణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, డిజిపి హరీష్ కుమార్ గుప్తా కలిసి ఏర్పాటు చేసిన 164 శక్తి టీమ్‌లలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాలతో, చీరాల డీఎస్పీ మోయిన్ పర్యవేక్షణలో ఉమెన్ ఏఎస్ఐ శివకుమారి గారు పిల్లలకు లిగుడ్ టచ్-బ్యాడ్ టచ్‌లి, లిసైబర్ నేరాలులి, లిశక్తి యాప్ వినియోగంలి, లిమంచి ప్రవర్తనలి, లితల్లిదండ్రులు, పెద్దలపై గౌరవంలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెడ్‌మిస్ట్రెస్ బి. మమత, టీచర్లు, ఆయమ్మలు, బాలురు 15, బాలికలు మొత్తం 35 మంది ఆనందం వ్యక్తం చేశారు.అదే కార్యక్రమంలో 50 మంది మహిళల ఫోన్లలో శక్తి యాప్‌ను ఎక్కించి, అత్యవసర సమయాల్లో ఎలా వినియోగించుకోవాలో ఉమెన్ ఏఎస్ఐ శివకుమారి వివరించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పాల్గొన్నవారు పేర్కొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపిడివో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో ఉన్న శుక్రవారం తౌలుత సచివాలయమును సందర్శించారు. సిబ్బంది రిజిస్టర్లు పరిశీలించారు అని ఆరాదేశాలు సచివాలయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు చేపట్టాలన్నారు. అలాగే హైస్కూల్ సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టికను ఉపాధ్యాయులు హాజరు పట్టుకుని పరిశీలించి మధ్యాహ్నం భోజనానికి సందర్శించారు. మెనూ పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు విద్యార్థులు విద్యా అర్థమైన రీతిలో బోధించాలని సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠ శాలను పదవ తరగతి విద్యార్థులకు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మం చి ఫలితాలు సాధించవచ్చని పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఇక్కడ ఈ పాఠశాలలో చక్కని ఉపాధ్యాయ విద్య అందిస్తున్నారని మరోసారి విద్యార్థులకు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరి వెంట పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్.స్రవంతి, పంచాయతీ కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.

## 19న కమలాత్మిక హోమం, అర్చనలు హారతులు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 19శుక్రవారం నాడు మార్గశిర అమావాస్య రోజు శ్రీ లక్ష్మీ దేవి యోగ స్వరూపమైన కమలాత్మిక దేవి ఆవిర్భావం జరిగి కమలవాసిని గా దర్శనమిచ్చిన రోజు ఈ సందర్భంగా బాపట్ల లో శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యం లో కోన ప్రభాకర రావు కళాక్షేత్రం లో అత్యంత వైభవంగా కమలాత్మిక హోమము, పూజాకార్యక్రమాలు జరుగుతాయని పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలియజేసారు. 19,శుక్రవారం ఉదయం 7గం టలకు అమ్మవారికి అభిషేకం అనంతరం కమ లాత్మిక హోమము నవగ్రహ, లక్ష్మీ గణపతి, సుదర్శన, మృత్యుంజయ మంత్ర సహితంగా జరుగుతు ంది. అదేవిధంగా సాయంత్రం 5 గంటలకు ప్రదోషకాల కుంకుమ పూజ, పుష్పార్చన, ధూపసేవ, సం ధ్యా దీప ప్రజ్వల హారతులు మహి ళా భక్తులచే నిర్వహించడం జరుగుతుందని ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన దలచిన వారు 16మం గళవారం లోపు పేర్లు నమోదు చేసుకొని పాల్గొనాలని ఈ పూజ, హోమము ద్వారా సర్వ కార్య సిద్ధి,సమస్త దోష పరిహారం, ఆయురారోగ్య ఐశ్వర్యాలు, వివాహం, దాంప త్యం,సంతానం, వ్యాపారం, విద్యా ఉద్యోగవృద్ధి కలుగుతాయని తెలిపారు. వివరాలు సెల్ నంబర్ 9701489906.



## హెల్మెట్ ధరించండి: ఎస్సై మహేంద్ర

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతీయ రహదారి సమీపంలో తిరుగుతున్న ప్రతి వాహనానికి లైసెన్సు తప్పనిసరిగా అని ఎస్సై బి.మహేంద్ర పేర్కొన్నారు శుక్రవారం కే.బిట్రగుంట హైవే సమీపంలో ఉన్న వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం చేపట్టారు పోలీస్ బలగాలతో ప్రతి వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. అయితే ఈ సందర్భంగా ఎస్సై బి.మహేంద్ర మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా తిరిగిన మద్యం తాగి వాహనాలు నడిపిన హెల్మెట్ లేకుండ వాహనాలు నడిపిన అటువంటి వాహనాలను సీజ్ చేస్తామన్నారు దీనివల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ మృతి చెందడం గాయపడటం ఇటువంటి సంఘటన జరుగుతున్నాయి. పలుసార్లు చెబుతుంటే వాహనచోదకులు నిర్లక్ష్యం వేస్తున్నారు. శుక్రవారం చేపట్టిన ఈ వాహనాలు తనిఖీలు చేస్తుండగా వాహన చోదకులు భయభ్రాంతులకు లోనయ్యారు. సుమారు 50 మోటార్ సైకిల్ జరిమాన 50 వేల వరకు విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఇది ఒక రోజుతో పోయేది కాదని నిత్యం ఈ వాహనాలను తనిఖీ చేస్తామని జరిమానా విధించిన కూడా మళ్లీ అదే తప్పు గాని చేస్తే ఆ వాహనాలను సీజ్ చేస్తామంటూ వాహన చోదకులకు వాహన చోదకులకు హెచ్చరించారు. ఒక్కసారి పోలీసు బలగాలు రోడ్ల పైకి రావడం వాహనాలను ఆపడంతో వాహన చోదకులకు గుండెల్లో లైళ్ళు పరిగెత్తాయి ఎలిమెంట్తో వాహనం నడపాలి. లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి మీ ప్రాణాలను మీరే కాపాడుకోవాలి ఎస్సై మహేంద్రా తెలిపారు.

## పల్లెనిద్రతో ప్రజలకు మరింత భరోసా: సిఐ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాలలోని అయిన ముక్కల గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో వార్డుల్లో పోలీసులు నిర్వహిస్తున్న పల్లెనిద్ర కార్యక్రమంతో ప్రజలకు మరింత భరోసా కల్పిస్తున్నామని సిఐ అజయ్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పల్లె నిద్ర కార్యక్రమంతో ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని కలిగిస్తున్నామన్నారు. నేరాల నియంత్రణ, ప్రజల సహకారంతో పోలీసింగ్ను మరింత బలోపేతం చేయడమే పల్లె నిద్ర ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న గొడవలు పెద్ద నేరాలుగాను, శాంతి భద్రతల సమస్యగా మారే అవకాశముందని, ఇలాంటి అంశాలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, చర్యలు చేపడు తున్నామన్నారు. పోలీసు స్టేషన్లకు వెళ్ళకుండానే వారి సమస్యలను నేరుగా పోలీసు అధికారులకు తెలిపేందుకు 'పల్లెనిద్ర' ఒక వేదికగా నిలుస్తుందన్నారు. భద్రతలకు విఘాతం కలిగించే విషయాలను, గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల మధ్యగల విభేదాలను, భూతగాదాలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసేందుకు, ప్రజలకు రక్షణగా నిలిచే చట్టాలు, సైబరు మోసాలు, మహిళలు, రహదారి భద్రతపట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పోలురాజు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇద్దరు దొంగలు అరెస్టు - రూ.14లక్షలు సొత్తు స్వాధీనం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరులో నివాసం ఉండి చెడు వ్యసనలకు బానిస అయి మధ్యనకు బానిస అయి పగలు పుట తాళాలు వేసిన ఇంటిని ఎంచుకొని రాత్రి సమయములో చిన్న ఇనుపరాడ్ తో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోనికి వెళ్ళి బీరువా తెరచి అందులో ఉన్న బంగారు వస్తువులను దొంగిలించు కపోయి అమ్ముకొని జల్సాలు చేస్తుండేవాడు, ఆ క్రమములో గిద్దలూరు పిఎస్ పరిధిలో రాజనగర్, కొంగలవీడు, కృష్ణంశెట్టిపల్లి, గ్రామములో ఇంటి దొంగతనాలు చేసి అతని పై సుమారు 50-60 కేసులు ఉన్నవి. అతను కొన్ని కేసులలో శిక్షలు చేసి మరికొన్ని కేసులలో బయట ఉన్నాడు. ఆ క్రమములో సుమారు 10 నెలల క్రితము కడప జిల్లా మైదుకూరు టౌన్ కు చెందిన సుంకర ఖాదర్ బాషా అను అతనిని పరిచయము చేసుకొని తేదీ 23.11.2025 న కారులో మైదుకూరు నుండి గిద్దలూరుకు వాస్తు గిద్దలూరు మండలము లోని దొద్దంపల్లి గ్రామ బస్ స్టాండ్ వెంట ఉన్న ఇంటికి తాళము వేసిన ఇంటిని ఎంచుకొని రాత్రి సమయములో ఆ ఇంటి తాళాలు పగల గొట్టి ఇంటిలోనికి వెళ్ళి బెడ్ రూమ్‌లో ఉన్న బీరు తెరచి అందులో ఉన్న బంగారు వస్తువులను దొంగిలించి కారు లో పారిపోయి మరలా దొంగిలించిన బంగారు వస్తులను అమ్ముకొనుటకు కారులో మార్కాపురం వైపు వెళ్తూ ఇంటికి తాళాలు వేసిన ఇంటిని ఎంచుకొనుచు గిద్దలూరు టౌన్ లోని అదర్శ బీఈడీ కాలేజీ వద్ద కారు ఆపుకొని నిలుచోని ఉండగా, సిఐ కి రాబడిన సమాచారం మేరకు వారిని పట్టుకొని అరెస్టు చేసి వారి వద్దనుండి పైన కనబరిచిన వాటిని స్వాదినం చేసుకోవడమైనది.ప్రకాశం జిల్లా ఎస్పీ స్వీయ పరివేక్షణలో మరియు మార్కాపురం ఎస్‌డిపిఒ వారి ఆధ్వర్యంలో ముద్దాయిలను అరెస్ట్ చేసిన గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్ ని మరియు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

# యువతిని మోసం చేసిన కేసులో నిందితుడికి ఐదేళ్లు జైలుశిక్ష




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన నంబూరి పరిశుద్ధ కుమార్ అనేయువకుడు ఒక యువతిని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమెతో సన్నిహితంగా ఉంటూ, పెళ్ళికి తిరస్కరించిన ఘటనలో 21.10.2020న ముండ్లమూరు పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాది మేరకు ముండ్లమూరు ఎస్సై ఆర్ .రామకృష్ణ కేసు నమోదు చేయగా,అప్పటి దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ అయి ఎండీ మోయిన్ దర్యాప్తును చేపట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యత్తపు కొండారెడ్డి, కె.వి రామేశ్వర రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాదారాలతో నిందితుడుపై పలు సెక్షన్‌ల క్రింద నేర నిరూపణ అవ్వడంతో ఒంగోలు 2వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పందిరి లలిత 5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.1,000 వేలు జరిమానా విధించారు. సాక్షులను సరైన సమయంలో హాజరుపరచి నిందితునికి శిక్ష పడేందుకు ప్రస్తుత దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రామారావు ,ముండ్లమూరు పియస్ ఎస్. ఐ.కమలాకర్, కోర్టు లైజన్ ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, అలాగే ముండ్లమూరు కోర్టు పి.సి. వై. ఇసుకలే కృషి చేశారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్ట్ లైజన్ సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ప్రత్యేకంగా అభినందించారు.



## కంది పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,గుంటూరు అపరాల ప్రధాన శాస్త్రవేత్త డా. మోహన్ రెడ్డి, శాత్రవేత్తల బృందం డా.సాంబశివరావు, ప్రధాన శాస్త్రవేత్త,శివా రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త, ప్రకాశం జిల్లాలోని దర్శి, ముండ్లమూరు, పసుపుగల్లు, తిమ్మాయపాలెం,చలివేంద్రం, బోధనంపాడు, అబ్బాయిపాలెం గ్రామాలలో పర్యటించారు. జిల్లా వ్యాప్తంగా కంది సాగు ఖరీఫ్ క్రింద సాదారణ విస్తీర్ణం 68287 హెక్టర్లు ఉండాగా ఇప్పటివరకు 53517 హెక్టర్లలో సాగైనట్లు కె.వి.కె, కార్యక్రమ సమన్వయ కర్త డా.జి. రమేష్ శాత్రవేత్తల బృందానికి వివరించారు. పర్యటించిన గ్రామాలలో సాగైన కంది ప్రస్తుతం పూత, పిందే దశలో ఉన్నట్లు అపరాల ప్రధాన శాస్త్రవేత్త డా. మోహన్ రెడ్డి వివరించారు. కె.వి.కె కార్యక్రమ సమన్వయ కర్త డా.జి.రమేష్, డా.టి. వేంకటేశ్వర రెడ్డి శాస్త్రవేత్త రైతులు పాల్గొన్నారు.



## భిక్షదాతలకు మాలధారణ స్వాముల అభినందనలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్ప స్వామి పీఠం నందు అయ్యప్ప,శివ, ఆంజనేయ, భవానీ, గోవింద మాలధారణ స్వాములకు సిఎస్ పురం పట్టణానికి చెందిన ఉప్పుగుండ్ల మాధవరావు మహాలక్ష్మమ్మ దంపతులు కుమారులు హేమంత్, నవీన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా పీఠం గురుస్వాములు బిక్షదాత మాధవరావు దంపతులను కుటుంబసభ్యులను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు, బిక్షదాతలు,స్థానికులు ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో నేడు ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.అజిత తెలిపారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి జడ్పీటీసీ, మండల పరిధిలోని ఎంపీటీసీలు, గ్రామ సర్పంచు లు, గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

## వాహన చోదకులకు హెల్మెట్ శ్రీరామరక్ష



దర్శి, మేజర్‌న్యూస్: వాహన చోదకులకు శ హెల్మెట్ శ్రీరామరక్ష అని దర్శి సీఐ వై.రామారావు అన్నారు. దర్శి టౌన్‌లో రోడ్డు ప్రమాదాలపై రోడ్ సేఫ్టీ వారియర్స్‌తో కలిసి ప్రజలకు అవగాహనను దర్శి సిఐ వై రామారావు కల్పించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా దర్శి సిఐ రామారావు, దర్శి ఎస్ఐ మురళి అలాగే రోడ్ సేఫ్టీ వారియర్స్ తో కలిసి దర్శి పట్టణంలోనీ పొదిలి రోడ్డులో ఉన్న షాపుల వారికి అలాగే రోడ్డుమీద ప్రయాణిస్తున్న వాహనదారులకు హెల్మెట్ వాడకం గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి షాపు వారికి కూడా ఆ షాపులకు వచ్చేటువంటి కస్టమర్లకు అవగాహన వచ్చే విధంగా వారి షాపులలో హెల్మెట్ వాడకం గురించి స్టిక్కర్లు గాని ఫ్లెక్సీలు గాని ఏర్పాటు చేయమని, అలాగే వారు వ్యాపార పరంగా ఇచ్చే ఆఫర్లలో హెల్మెట్లను కూడా పంపిణీ చేయమని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో హెల్మెట్ వాడుతూ బండి నడుపుతున్నటువంటి వారిని కొంతమందిని గుర్తించి వారిని అభినందిస్తూ వారికి దర్శి సిఐ వై రామారావు అలాగే రోడ్ సేఫ్టీ వారియర్స్ కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దర్శి సిఐ వైరామారావు మాట్లాడుతూ అందరూ కూడా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని ఇది మంచు కాలం కాబట్టి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ఉచిత ఆరోగ్య పథకాలపై అవగాహన




కనిగిరి, మేజర్‌న్యూస్: యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు శుక్రవారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి.రూప శ్రీ నేతృత్వంలో అవగాహన కార్యక్రమం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య నిమిత్తం ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రజలకు అందిస్తున్న పథకాలపై వివరించారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన టెలిమెడిసిన్ సంజీవని జాతీయ పౌష్టికాహార పథకం బాలలకు, కిషోర్ బాలికలకు అందిస్తున్న పథకాలపై అవగాహన కలిగించారు. హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఎమ్‌సి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు వాటి చికిత్సలు ప్రభుత్వ అందిస్తున్న పథకాల గురించి వివరించారు.ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్న డయాలసిస్ సేవలు, బాలింతలు గర్భవతులకు పిల్లలకు ఉచితంగా అందిస్తున్న ఆరోగ్య సేవలు మందులు గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, హాస్పిటల్ వైద్యులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌ను సందర్శించిన తహసీల్దార్ మురళి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లిలో బీసీ హాస్టల్‌ను మండల తహసిల్దార్ పి.మురళి సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ హాస్టల్ సందడించడం జరిగింది అన్నారు పదవ తరగతి చదువుతున్న 21 మంది విద్యార్థులకు అట్టలు పంపిణీ తన సొంత ఖర్చుతో ఇవ్వడం జరిగింది. అయితే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలంటే ఇష్టపడి చదివితే సాధించవచ్చు అన్నారు. బీసీ హాస్టల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు వండిస్తున్నారా లేదా అంటూ వార్డెన్‌ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వసతి సౌకర్యాలు ఏమైనా సమస్యలు ఉన్నాయా ఆరా తీశారు. కడుపునిండా అన్నం పెడుతున్నారా లేదా అంటూ విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. వీరి వెంట ఆర్ఐ విజయ ప్రసన్న విఆర్ఓ చైతన్య జూనియర్ అసిస్టెంట్ కౌసల్య పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు .శుక్రవారం పట్టణంలోని 7 వార్డు కొత్తూరులో సిమెంట్ రహదారి, 2వ వార్డు బీసీ కాలనీలో రెండు సైడు కాలువల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలో అవసరం ఉన్న చోట్ల ప్రాధాన్యత క్రమంలో సిమెంట్ రహదారులు,డ్రైనేజి కాలువలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షులు అచ్చాల రవి, అంజినాయుడు, సద్గురు మూర్తి, షేక్ షరీఫ్, రహీమ్ ఉన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఉండాలి

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూ ప్రకారం భోజన వడ్డించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎంకటేశ్వరావు కోరారు. జిల్లా పంచాయతీ అధికారి మండలంలోని పోతవరం గ్రామపంచాయతీలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్‌ని తనిఖీ చేశారు. అదేవిధంగా జల సురక్ష మాసం కార్యక్రమంలో భాగంగా తానం చింతల గ్రామపంచాయతీలో వాటర్ ట్యాంక్ నీటిని పర్యవేక్షించారు. తానం చింతల స్కూల్లోని మిడ్ డే మీల్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ కల్పనా డిప్యూటీ ఎంపీడీఓ ఆవల సుధాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గోదాసు వేమనారాయణ 2ఫ్యాన్లు, ఉర్లగంటి కళ్యాణి 2ఫ్యాన్లు, షేక్ అబ్దుల్ హిస్సేన్ వాల్ ఫ్యాన్ బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు దాతల సహకారం అభినందనీయమని అదేవిధంగా విద్యాభివృద్ధికి ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు సహకరించాలని తెలిపి దాతలుకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీలోని మంగమ్మ పల్లి గ్రామానికి చెందిన పరిశపోగు జీవయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతి రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ దేవి రెడ్డి రాజారా మిరెడ్డి మండల కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య సుమిత్ర, తిరపతి రెడ్డి, కొండేపోగు రాబర్ట్, నాయకులు కార్యకర్తలు పాల్గొని వధువును ఆశీర్వదించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**- తహసీల్దార్ షేక్ నాగుల్ మీరా**

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రైతు సేవ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన సమావేశాలు శుక్రవారం నాడు నిర్వహించారు. హాజీపురం రైతు సేవ కేంద్రం నందు జరిగిన ఈ సమావేశంలో తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ మండలంలో వరి సాగుచేసిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకొనుటకు హాజీపురం రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర ప్రకారం ఒక క్వింటా గ్రేడ్- ఏ రకం వరి ధాన్యాన్ని రూ.2,389లకు, సాధారణ రకం రూ.2,369లకు ఈ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవచ్చు అని తాసిల్దార్ తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ, రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ముప్పాలపాడు సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న ఈ కొనుగోలు కేంద్రాలలో పంటను మద్దతు ధరకు విక్రయించుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. కొనుగోలు సమయంలో పాటించవలసిన నాణ్యత ప్రమాణాలను వివరించిన మండల వ్యవసాయ అధికారి రవికుమార్, ఖరీఫ్‌లో వరి పంట నమోదు చేయించుకున్న రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవచ్చున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలలో గాయం రామిరెడ్డి, గాయం సుబ్బయ్య, కాసు రమణారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పెంచికల రామకృష్ణ, ఆకుపటి వెంకటరావు, కావేటి వెంకటనారాయణ, కాటేపల్లి చిన్న ఆవులయ్య, గుమ్మ కొండయ్య, నాగూర్ కోటయ్య, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పగడాల శ్రీనివాస్ రెడ్డి మరియు పలువురు గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కొదమల రవికి పదేళ్లు జైలుశిక్ష

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన కొదమల రవి 27 సంవత్సరాలుపెళ్లి చేసుకుంటానని యువతిని నమ్మించి గర్భవతిని చేసిన కేసులోని నిందితుడుకి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.12వేలు జరిమానా విధించిన ఒంగోలు 2వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, నిందితుడుకి శిక్ష పడేలా సమర్థవంతంగా విచారణ జరిపి విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు హనుమంతునిపాడు మండలం, లింగంగుంట గ్రామానికి చెందిన కొదముల రవి (27 'సం)అనే వ్యక్తి ఒక యువతిని (20 సం') పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి నమ్మించి గర్భవతిని చేసి, తిరస్కరించిన ఘటనలో తేదీ:16.06.2018న హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాది మేరకు కేసు నమోదు చేయగా అప్పటి పామూరు సీఐ మధుబాబు (కనిగిరి ఇంచార్జి) దర్యాప్తును చేపట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యత్తపు కొండారెడ్డి, రామేశ్వర రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాదారాలతో నిందితుడుపై పలు సెక్షన్‌ల క్రింద నేర నిరూపణ చెయ్యడంతో శుక్రవారం ఒంగోలులోని గౌరవ ఒంగోలు 2వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, పందిరి లలిత, 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.12వే వేలు జరిమానా విధించారు. పై కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్ట్ లైజన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.





# మండలంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు పర్యటన

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలంలో గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం, పన్నుల వసూళ్ల పురోగతి, స్వామిత్వ సర్వే పనులపై జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాలు, హాస్టళ్లు, ఎస్సీ కాలనీలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో మరియదాసు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పర్యటనలో పాల్గొన్నారు.

**పన్నుల వసూళ్లు-ఆన్‌లైన్ వ్యవస్థపై ప్రజలకు అవగాహన**

గ్రామాల్లో పన్నుల వసూలు ప్రగతిని పరిశీలించిన అధికారి, సన్నపంచాయతీ యాప్ ద్వారా ఆన్‌లైన్ లావాదేవీల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఫోన్‌పే స్కాన్ ద్వారా పన్నులు చెల్లించే విధానాన్ని గ్రామస్థులకు వివరిస్తూ, పారదర్శకతతో సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 5.25 కోట్ల వసూళ్లు సాధించినట్లు వెల్లడించారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

గ్రామాల్లో ఎక్కడ చెత్త పేరుకుపోయినా వాటిని శుభ్రపరచి షెడ్లలో వానపాములు తయారీ (వెర్మీ కంపోస్ట్) చేయాలని సూచించారు. చెత్త నుండి సంపద సిద్ధాంతంతో గ్రామపంచాయతీల ఆదాయం పెంచే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ప్రతింటిలో తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణ చేసే విధంగా బుట్ట, బ్యాగులు అందజేసి ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు.

**స్వామిత్వ సర్వే పురోగతి**

ముటుకుల గ్రామపంచాయతీలో మొత్తం 521 పిపిఐఎంలు (ఆస్తుల యూనిట్లు) నమోదు పూర్తి అయ్యాయని తెలిపారు. ఖాళీ స్థలాలు, గృహాల కొలతలు పూర్తిచేసి ఈ నెల 20వ తేదీ తర్వాత ఆస్తి పత్రాలు లబ్ధిదారులకు అందజేయనున్నట్లు చెప్పారు.

**పంచాయతీ సేవలపై సమీక్ష**

ప్రజలకు నిరంతరం అందుతున్న సేవలను పరిశీలిస్తూ, ట్రైసైకిళ్లు, ఆటోలు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేస్తున్న విధానాన్ని తాను పరిశీలించానని తెలిపారు. ప్రస్తుతం 60శాతం సేవలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తుండగా, మిగతా 40శాతంను కూడా మెరుగుపరచేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

**ఎస్సీ కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు**

ఎస్సీ కాలనీలో ప్రజలతో మాట్లాడిన అధికారి, ప్రధానంగా మంచినీటి సమస్య మరియు మరమ్మతులు అవసరమైన రోడ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కార్యదర్శి, సర్పంచ్‌కు ఆదేశించారు.

**హాస్టల్ పర్యటన - విద్యార్థులతో భోజనం**

హాస్టల్‌లో 70 మంది విద్యార్థులలో 50 మంది హాజరైనట్లు గుర్తించారు. విద్యుత్, లైటింగ్, టాయిలెట్ల మరమ్మతులపై విద్యార్థులు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. విద్యార్థులతో భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఆయన విద్యార్థులు బాగా చదివి ముందుకు రావాలంటే హాస్టల్‌లో అన్ని మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండాలని అధికారులు, వార్డెన్లకు సూచించారు.

**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి మా ప్రాధాన్యం**

పుల్లలచెరువు మండలంలోని వెనుకబడిన గ్రామాల పరిస్థితిని పరిశీలించి, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా చర్యలు కొనసాగుతాయని జిల్లా పంచాయతీ అధికారి చెప్పారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంపై డిఆర్‌డిఏ పిడి నారాయణ ఆగ్రహం




కనిగిరి, మేజర్‌న్యూస్: పథకాలపై అవగాహన లేక పోవడం ,విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వెలుగు సిబ్బంది పనితీరుపై డిఆర్డీఏ పిడి టి లక్ష్మి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలోని దొరువు బజార్ ఫంక్షన్ హాల్లో కనిగిరి ఏరియా సిసి, ఏపియం, విఓఏలకు అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. పథకాలపై కనీస అవగాహన లేకుండానే విధులను నిర్లక్ష్యంగా నిర్వహించడం ఎలా సమర్థించుకుంటారో ప్రశ్నించారు.లక్షపతి దీదీ, వుమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ పథకాల మధ్య తేడా తెలియకుండా క్షేత్రస్థాయిలో అమలు ఎలా చేస్తారు అని టి. నారాయణ నిలదీశారు. ఏడు నెలలుగా షేర్ నెట్ పథకం సమీక్షలు జరుగుతున్నా ఇంకా అవగాహన లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు .విఓఏ లు పథకాలపై ఎక్కువ అవగాహనతో ఉన్నారని అభినందించిన పీడీ, పనితీరు లేని హెచ్.ఎం.పాడు సీసీలు, వీఓఏ లను మార్చాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పనిచేయని వారి పేర్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం. రెండు నెలలు గడువు మార్పు రాకపోతే తప్పనిసరిగా చర్యలు ఉంటాయి" అని హెచ్చరించారు.కనిగిరి క్లస్టర్‌లో వెలుగు సిబ్బంది పనితీరు అత్యంత దారుణంగా ఉందని వ్యాఖ్యానించారు .నేను మరో నాలుగు సంవత్సరాలు పీడీగా ఉంటాను. పనిచేయని వారిని సెట్ చేయడమే తన కర్తవ్యమన్నారు. సమీక్ష అనంతరం సిబ్బందిని ఇంత బాగా పనిచేస్తున్న మిమ్మల్ని శాలువాలతో సత్కరించాల్సిందే" అని వ్యంగ్యంగా చమత్కరించారు.ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు .సమావేశంలో ఎపిడీ నీలకంఠరెడ్డి, బిఎల్‌డిపిఎం అంబేడ్కర్, శ్రీనిధి ఏజీఎం పుల్లయ్య, ఎల్‌ఎచ్‌డిపిఎం రజనీ కాంత్, ఐబీ ఏపిఎం ఆదిశేషు, ఉన్నతి ఏపిఎం బాలసుబ్రమణ్యం, ఏపీఎంలు అశోక్, జీవరత్నం, లక్ష్మీనారాయణ, సత్యానందం, సీసీలు, వివిఓఏలు పాల్గొన్నారు.



## కెజీబీవీ పాఠశాలను సందర్శించిన ఆర్‌జెఇడి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో ఉన్న కస్తూరిబాయ్ బాలికల పాఠశాలను ఆర్జేడి లింగేశ్వర రెడ్డి శుక్రవారం సందర్శించారు. తొలుత ఉపాధ్యాయుల హాజర పట్టికలను పరిశీలించారు. విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థి విద్య రీతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు విద్య అర్థమయినీతుల బోధించాలని సూచించారు. విద్యార్థులు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్జెడి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పాటిస్తున్నారా లేదా అని పాఠశాల ప్రత్యేక అధికారి పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్.స్రవంతిని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

## పరిశపోగు వారి వివాహ వేడుకలో కత్తి తిరుపాలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీలోని పరిశపోగు వారి వివాహ వేడుకలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాల్, హనుమంతుని పాడు ఉపసర్పంచ్ కత్తి కిషోర్, మండల ఐటీడీపి అధ్యక్షులు యేండ్లూరి అశోక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో శెట్టి మురళి, రావినూతల కిషోర్, నందనవనం ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఈశ్రయాల్ ప్రభయ్యా, కమలాకర్ జీవయ్య, పృధ్విరాజ్ నాని పి.సురేషు, జనసేనా ప్రధాన కార్యదర్శి కమలాకర్ పాల్గొన్నారు.

## చీమకుర్తిలో మాజీ వార్డు మెంబర్ బాలయ్య మృతి



చీమకుర్తి, మేజరన్యూస్:చీమకుర్తి పట్టణంలో మాజీ వార్డు సభ్యుడు పల్లెపు బాలయ్య(80) అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందారు. చీమకుర్తి మేజర్ పంచాయతీలో 2006 నుండీ 2011.. వార్డు సభ్యులుగా పనిచేసిన పల్లెపు బాలయ్య వార్డు అభివృద్ధికి, మేజర్ పంచాయతీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసి, ప్రజల మన్ననలు పొందారు. ఆయన భౌతిక కాయానికి ఏ.ఎం. సి.మాజీ చైర్మన్ డాక్టర్.మారం వెంకారెడ్డి,జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు,జేఏసీ గౌరవ సలహాదారులు చింత క్రింది అశోక్ కుమార్,తెల్లమేకల గాంధీ, పాటిబండ్ల గంగయ్య, జేఏసీ నాయకులు కోటా రాములు, తన్నీరు చెన్నయ్య నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.